ఈనాడు
పశ్చిమ గోదావరి

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు



పాలకొల్లులో ఎన్టీఆర్ విగ్రహం చెంత జయకేతనం చూపుతున్న తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల, ఎమ్మెల్సీ అంగర

తెదేపా శ్రేణుల సంబరం

జిల్లాలో బాణసంచా కాల్చి హడావుడి

ప్రచారంలో పాల్గొన్న జిల్లా ఎమ్మెల్యేలు



ఏలూరులో తెదేపా కార్యకర్తల సంబరం

ఈనాడు, ఏలూరు

నంద్యాల విజయం జిల్లా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. పార్టీ పథకాలు ప్రజల్లోకి సరిగా వెళుతున్నాయా.. నాయకులుగా మనం చెబుతున్న విషయాలు ప్రజలు ఎంతవరకూ స్వీకరిస్తున్నారనే అంశాల్లో పార్టీలోని ప్రధాన నాయకులకు కూడా ఒకింత అస్పష్టత ఉండేది. కానీ నంద్యాల ఫలితంతో ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం బాగానే ఉందనే భరోసా కలిగిందని జిల్లా నాయకులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు అక్కడే ఉండి ప్రచారంలో పూర్తిస్థాయిలో పాలు పంచుకున్నారు. మధ్యలో ఒకరిద్దరు నాయకులు అక్కడికి వెళ్లి ప్రచారంలో తమవాణి వినిపించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా గెలుపొందడంపై ఆ పార్టీలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతంలో కూడా జిల్లాలోని నరసాపురం, పోలవరంలలో ఉప ఎన్నికలు జరిగాయి. కానీ అప్పుడు ప్రజలకు అంతగా ఆ ఎన్నికల పట్ల ఆసక్తి కలగలేదు. అయితే నంద్యాల ఉప ఎన్నికలు మాత్రం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. జిల్లా నుంచి పాలకొల్లు, ఉండి, ఉంగుటూరు, తణుకు ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, వేటుకూరి శివరామరాజు, గన్ని వీరాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణలు అధికారికంగా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తమకు అప్పగించిన వార్డుల్లో ప్రతీరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరుగుతూ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, దానిద్వారా జరిగిన లబ్ధిని వివరించి తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకుండా పథకాల గురించి తెలియజెప్పడమే కాకుండా వాటిద్వారా ఆయా వార్డుల్లో లబ్ధి అందుకున్న వారెవరనే విషయాలను కూడా వెల్లడించారు. ప్రధానంగా పోలవరం వంటి ప్రాజెక్టు కోస్తాకు మాత్రమే కాదని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని 11 జిలాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఏవిధంగా పరోక్షంగా ప్రయోజనం కలుగుతుందో వివరించారు. మంత్రి జవహర్ కూడా తనకు అవకాశం ఉన్న ప్రతీ సందర్భంలో కూడా నంద్యాలకు వెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు. దళిత కుటుంబాలతో ఆయన మమేకమై సాధారణ ఉద్యోగిగా ఉన్న తనకు ఇంతటి పదవి ఇచ్చింది తెదేపా

(మిగతా 7లో)

మార్పు తెచ్చింది నంద్యాల





గెలిస్తే రాజు.. ఓడితే భటుడు

నంద్యాల ఉప ఎన్నికపై జిల్లాలో పందేల జోరు

రూ.100 కోట్ల పందేలు జరిగినట్లు అంచనా



భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

గెలిచిన వాడు రాజు.. ఓడిన వాడు భటుడు అన్నట్లుగా ఉంది ప్రస్తుతం జిల్లాలో పందెం రాయుళ్ల పరిస్థితి. తాజాగా జరిగిన నంద్యాల ఉపఎన్నిక పశ్చిమపై పందేల విషయంలో తీవ్ర ప్రభావం చూపిందని చెప్పాలి. సహజంగానే సంపన్న జిల్లా పైగా ఇలాంటి జూదాలకు పెట్టింది పేరు. ఇంకేముంది పందెం రాయుళ్లు చెలరేగిపోయారు. ఎక్కడో సుదూరంలో జరిగిన ఎన్నికలపై కూడా పందేలు కట్టడం అనే సంస్కృతి ఇక్కడ అనేక ఏళ్లుగా పాతుకుపోయింది. అలాంటిది ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారిన ఈ ఎన్నికలను వదులుతారా.. అందుకే కోట్లలో పందేలు పట్టారు. గెలిచిన వాడు సంతోషంలో మునిగి తేలుతుంటే ఓడిన వాడు నిరాశలో మునిగిపోయాడు. క్రికెట్, ఎన్నికలు ఏదైనా పందేలకు ఏ మాత్రం అనర్హం కాదు అనే రీతిలో ఇక్కడ యేడాది పొడవునా ఏదో ఒక అంశంపై పెద్ద ఎత్తున పందేలు జరుగుతూనే ఉంటాయి. నంద్యాల ఉపఎన్నిక కూడా ఇలా పందేలకు వేదికైంది.

రూ. 100 కోట్లు దాటినట్లు అంచనా: నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి జిల్లాలో పందేలు రూ.100 కోట్లు దాటినట్లు అంచనా. ముఖ్యంగా కోస్తాలోనే ఖరీదైన పట్టణంగా పేరొందిన భీమవరంలో ఈ ప్రభావం బాగా ఎక్కువగా ఉందని చెప్పాలి. ఈ ఒక్క చోటే పందేలు రూ. 35 కోట్ల మేర జరిగినట్లు సమాచారం. పట్టణానికి చెందిన ఒక ప్రముఖుడు వైకాపా గెలుస్తుందని పందెం కట్టి రూ. 1 కోటి నష్టపోయినట్లు తెలిసింది. ఎన్నో వ్యాపారాలు చేసి ఆర్థికంగా బాగా స్థిరపడిన ఆయన నంద్యాల ఎన్నికపై మొదటి నుంచి ఎంతో ఆసక్తితో పందెం వేసినట్లు సమాచారం. ఈయన లాగే మరి కొంత మంది లక్షల్లో పందేలు కట్టి నష్టపోయిన వారు ఉన్నారు. జిల్లాలోని మరో పట్టణంలో ఒక వ్యక్తి తెదేపాకి ఇంతకన్నా ఎక్కువ ఆధిక్యం రాదని

(మిగతా 7లో)



పేద రైతుకు అందని బీమా

ఫసల్ బీమాపై అవగాహన కల్పించని వ్యవసాయశాఖ

గడువులోపు సొమ్ము చెల్లించలేక పోయిన అన్నదాతలు

200 మంది మాత్రమే ప్రీమియం చెల్లింపు

ప్రభుత్వం ఉదాత్త ఆశయంతో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన (పీఎమ్ఎఫ్‌బీవై) గడువు ముగిసిపోయింది. ఉన్నతాధికారులు పలుమార్లు విన్నపాలు చేసినా, పలు విధాలుగా వారికి చెప్పినా ఫలితం లేకుండా పోయింది. ఎప్పటి మాదిరిగానే పేద రైతు విపత్తు సమయంలో దాని బారి నుంచి తప్పించుకునే సదవకాశాన్ని కోల్పోయాడు. ఈ పాపంలో సగం పాత్ర బ్యాంకులకు ఉంటే మరోసగం వ్యవసాయ శాఖదే.

ఈనాడు, ఏలూరు

జిల్లావ్యాప్తంగా రూ. 3500 కోట్ల రుణాలను 3 లక్షల మంది రైతులకు ఇచ్చారు. వీరిలో వరి రైతులు సుమారు 2 లక్షల మంది వరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు 1.60 లక్షల మంది సొంతంగా వరి పొలాలు ఉన్నవారే. కౌలు రైతులు జిల్లా వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది వరకూ ఉండగా వీరిలో 2 లక్షల మంది వరినే సాగు చేస్తున్నారు. వీరిలో 40 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారు. వీరు కూడా రైతుమిత్ర గ్రూపులు, జాయింట్ లయబుల్టి గ్రూపుల్లో (జేఎల్‌జీ) ఉన్నవారు మాత్రమే. ఈ గ్రూపుల్లో కనీసం ఒకరిద్దరికి సొంతం పొలం ఉంటేనే రుణం ఇస్తారు.

అసలు పైన పేర్కొన్న ఏ గ్రూపుల్లోనూ లేకుండా కౌలురైతు కార్డు తీసుకుని వస్తే రుణం ఇవ్వడానికి బ్యాంకులు పూర్తిగా వెనుకడుగు వేస్తున్నాయి. ఇలా రుణాల రూపంలో కౌలుదారులు నష్టపోగా బీమా రూపంలోనూ వీరికి ఏమాత్రం కలిసి రావడం లేదు. అందరూ కలిసి వీరిని ముంచుతున్నారు.

జిల్లాలో 5.50 లక్షలు మంది రైతులుండగా వీరిలో అధిక శాతం మంది వరి సాగు చేస్తుండగా మిగిలినవారు ఆయిల్‌పామ్, పొగాకు, చెరుకు, ఇతర వాణిజ్యపంటలు సాగు చేస్తున్నారు. రైతుకు బీమా సౌకర్యం కల్పించడం ద్వారా వారికి ఆర్థికంగా ఇబ్బంది రాకుండా ఉండటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ప్రవేశపెట్టాయి. దీనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 4 శాతం ప్రీమియం సొమ్ము భరిస్తే మిగిలిన 2 శాతం రైతుకు చెల్లించాల్సి ఉంటుంది. దీనిలో రెండు రకాల బీమాలు ప్రవేశపెట్టారు. దీనిలో మొదటిది పైన పేర్కొన్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కాగా రెండోది వాతావరణ ఆధారిత బీమా. జిల్లాకు సంబంధించి ఆయిల్‌పామ్, చెరుకులకు వాతావరణ ఆధారిత బీమా ఉండగా అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరి మాత్రం ప్రధానమంత్రి ఫసల్ బీమా పరిధిలోకి వచ్చింది. జిల్లాపరంగా పరిశీలిస్తే ఇప్పటికే వాతావరణ ఆధారిత బీమా పథకం గడువు జులై 31తో పూర్తయింది. ఈ సమయానికి కేవలం వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం 200 మంది రైతులకు మించికూడా చెల్లించలేదు. ఇదే సమయంలో ఫసల్‌బీమా యోజనకు సంబంధించి రుణాలు తీసుకోని రైతుల ప్రీమియం చెల్లింపు గడువు కూడా

(మిగతా 7లో)

ఉచితం.. సురక్షితం!

ముక్కోసం

యలమంచిలి, న్యూస్‌టుడే

ఆర్టీసీ బస్సుపాస్‌లు ఏటా జూన్ నెల నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు పంపిణీ చేస్తుంటారు. జిల్లాలో 70 శాతం మంది విద్యార్థులు ఉచిత బస్‌పాస్‌ల పథకాన్ని వినియోగిస్తుండగా ఒక్క నరసాపురం డిపోలో ఈ ఏడాది ఇప్పటివరకు 6,715 ఉచిత బస్‌పాస్‌లను విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. జిల్లాలో ఆర్టీసీ డిపోలు ఎనిమిది ఉండగా.. సుమారు 50 వేల మంది విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆర్టీసీలో ప్రయాణించండి.. సురక్షితంగా గమ్యాన్ని చేరండి.. అనేది జనమెరిగిన ప్రచారం. ఇదేబాటలో పయనిస్తూ ఉచితం.. సురక్షితం అనేటట్లుగా విద్యార్థుల కోసం ఆర్టీసీ సంస్థ కొన్ని పథకాలను అమలుచేస్తోంది. వీటిలో కొన్ని పూర్తి ఉచితం కాగా మరి కొన్ని రాయితీపై నడుస్తున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. వీటిపై 'న్యూస్‌టుడే' కథనం.



బస్‌పాస్ కౌంటర్

ఉచిత పాసులు

పల్లెల్లో గ్రామీణ బస్సులుగా ఉన్న తెలుగు-వెలుగు బస్సుల్లో 12ఏళ్లలోపు విద్యార్థులంతా 20కిలోమీటర్ల దూరం వరకు పాఠశాలకు వెళ్లిరావడానికి రోజూ ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పిస్తున్నారు. పట్టణాల్లో 22 కిలోమీటర్ల వరకు అవకాశంఉంది. బాలికల విషయంలో 18ఏళ్లలోపు వారు పదోతరగతి వరకు చదువుకునే వారికి ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నారు. పట్టణాల్లో 22కి.మీ. వరకు అవకాశం ఉంది. పాలిటెక్నిక్, ఐటీఐ వంటి ఉపాధి కోర్సులు చదివే విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందిస్తున్నారు. నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏడాదికి రూ.40 చెల్లిస్తే ఉచితపాస్ అందిస్తున్నారు.

అంతర్జాలం ద్వారా పాస్

సాంకేతికతను జోడించడం వల్ల విద్యార్థులు ఆర్టీసీ పాస్ కోసం క్యూలో నిలబడనవసరం లేకుండా కౌంటర్ల చుట్టూ ప్రదక్షిణ చేయక్కర్లేకుండా ఇంట్లోనుంచే పాస్‌పొందే అవకాశం అందుబాటులోకి వచ్చింది. పైసాఖర్చు లేకుండా వెబ్‌సైట్‌లో అడిగిన వివరాలను పొందుపరచి ఫోటో అప్‌లోడ్‌చేసి దరఖాస్తు చేసుకోవచ్చు. www.online.apsrtc-pass.in వెబ్‌సైట్‌లో రిజిష్టారయితే నమోదుసంఖ్య వస్తుంది. దాన్ని పాస్ కౌంటర్లలోని సిబ్బందికి తెలియజేస్తే వెంటనే బస్‌పాస్ పొందవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION
APSRTC
Online Bus Pass

ఆన్‌లైన్ పాస్ లోగో

పాస్ పోయిందా..

ఆర్టీసీ బస్‌పాస్ పోతే సమీపంలోని పోలీస్టేషన్లో ఫిర్యాదుచేయాలి. వారిచ్చిన ధ్రువీకరణపత్రాన్ని డిపో మేనేజర్‌కు అందజేయాలి. పాస్‌పోయిన విషయాన్ని తనిఖీసిబ్బందికి తెలియజేస్తారు. మళ్లీ పాస్‌కోసం దరఖాస్తు చేసుకుంటే రెండోసారి జారీచేస్తారు.

ఎంతో ప్రయోజనం

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం. అంతకుమించి ఉచితంగా ప్రయాణ సౌకర్యం విద్యార్థులకు ఎంతో ప్రయోజనం. రాయితీలను ఉపయోగించుకుని ప్రయాణం చేసేలా విద్యార్థులకున్న పథకాలను తెలుసుకోవాలి. మా సిబ్బంది కళాశాలల వారీగా వెళ్లి కొన్నిసందర్భాల్లో అవగాహన కల్పిస్తున్నాం. అక్కడికక్కడే పాస్‌లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థుల సౌకర్యార్థం పాలకొల్లు బస్టాండ్‌లోకూడా పాస్‌కౌంటర్‌ను ఏర్పాటుచేశాం.

- సి.ఎస్.మూర్తి, డిపోమేనేజర్, నరసాపురం

ఓవరాల్ ఛాంపియన్ షిప్ పశ్చిమ గోదావరి జట్టు కైవసం



ఓవరాల్ ఛాంపియన్ షిప్ అందుకుంటున్న క్రీడాకారులు

కిల్తంపాలెం(శృంగవరపుకోట (గ్రామీణం), న్యూస్‌టుడే: కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మూడు రోజులు నిర్వహించిన 28వ ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీలలో కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ఎనిమిది క్లస్టర్ల నుంచి వివిధ విభాగాలకు చెందిన బాల బాలకల జట్లు పాల్గొన్నాయి. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పశ్చిమ గోదావరి బాల బాలికలు అన్ని విభాగాల్లో తమ సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. పోటీలో విజేతలందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ముఖ్య అతిథిగా హాజరైన నవోదయ విద్యాలయ సమితి (హైదరాబాదు) ఉప కమిషనర్ ఏవై రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు త్వరలో బీహార్ లోని వైశాలిలో జరుగుతాయన్నారు. అక్కడ కూడా హైదరాబాద్ రీజియన్ క్రీడాకారులు తమ సత్తా చాటాలన్నారు. అనంతరం జాతీయ స్థాయి పోటీలకు 90 మంది వరకు క్రీడాకారులను అండర్-14, 17, 19 విభాగాలకు చెందిన బాల బాలికలను ఎంపిక చేశారు. శ్రీకాకుళం, కిల్తంపాలెం విద్యాలయాల ప్రధానాచార్యులు శ్రీనివాసరావు, అంజయ్య విజేతలను అభినందించారు.

ఉద్యమాల్లో యువత, విద్యార్థులదే కీలకపాత్ర



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘ ఛైర్మన్ సుబ్బారావు

కొత్తబస్టాండ్ సెంటర్ (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: దేశ సమగ్రతను కాపాడటానికి పోరాటం చేసింది అఖిల భారత యువజన, విద్యార్థి సమాఖ్యలేనని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ అన్నారు. భీమవరం పట్టణంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. డేగా ప్రభాకర్ జెండావిష్కరణ చేశారు. సభకు ఏఐవైఎఫ్ మాజీ నాయకుడు ఎం.సీతారామ్‌ప్రసాద్ అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ 1969 నాటి నుంచే యువత, విద్యార్థులు ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అప్సర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు యువత, విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సీహెచ్.రంగారావు, సభ్యులు కె.వెంకట్రావు, ఆర్.భాస్కరరావు, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎన్.అప్పలస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

హోరాహోరీగా సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ పోరు



టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో జరుగుతున్న గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్నారు. సోమవారం టీమ్‌ల విభాగంలో పోటీలు నిర్వహించారు. కాస్మో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు రామరాజు, తటవర్తి కృష్ణబాబు, టోర్నమెంట్ కార్యదర్శులు సాయి రామరాజు, పీఎస్ సూరజ్ తదితరులు పోటీలను పర్యవేక్షిస్తున్నారు. మొదట ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ 3-1 తేడాతో నెగ్గింది.

సీనియర్ మిక్స్‌డ్ టీమ్ విజేతలు

1. మెన్స్ సింగిల్స్ : జగదీష్ 18-21, 4-21 స్కోర్ తేడాతో డేనియల్ ఫారిడ్‌పై విజయం సాధించారు.
2. ఉమెన్స్ సింగిల్స్ : తానిష్క 21-14,21-13 తేడాతో రూత్‌మిషాపై జయభేరి మోగించారు.
3. మెన్స్ డబుల్స్ : కృష్ణప్రసాద్, సాత్విక్‌సాయిరాజ్‌లు 21-15, 21-10 స్కోర్‌తో కిరణ్‌కుమార్, వైభవ్‌లను ఓడించారు. 4. ఉమెన్స్ డబుల్స్ : అక్షిత, సోనియాలు 21-13, 21-14 స్కోర్‌తో వర్షాబిల్వాడి, నిశ్చితలపై గెలుపొందారు. రెండో మ్యాచ్ కేరళ 3-2 తేడాతో తెలంగాణ జట్టును ఓడించింది

1. మెన్స్ సింగిల్స్ : అశ్విని పాల్ 4-21, 15-21 స్కోర్ తేడాతో అజయ్‌కుమార్‌పై గెలుపొందారు. 2. ఉమెన్స్ సింగిల్స్ : త్రిషాజాలీ 17-21, 13-21 తేడాతో వైష్ణవిపై విజయం సాధించారు. 3. మెన్స్ డబుల్స్ : సంజిత్, సాన్విధామస్‌లు 21-14, 18-21, 21-19 తేడాతో విష్ణువర్ధన్‌గౌడ్, సాయికుమార్ పొదిలేపై గెలుపొందారు. 4. ఉమెన్స్ డబుల్స్ : ఆగ్నాఆంటో, త్రిషాజాలీలు 21-5,21-14 తేడాతో అభిలాష, భార్గవిపై విజయం సాధించారు.

ఆ రాబందులు ఎవరో నిగ్గు తేల్చండి

దరఖాస్తుల పరిశీలనకు బృందాలు
'ఈనాడు' కథనానికి స్పందన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లోకి రాబందులు ఎలా వచ్చాయని జిల్లా అధికారులు ఆరా తీశారు. పోలవరం మండలంలో ముంపునకు గురైన 19 గ్రామాల్లో ప్యాకేజీ విషయంలో అనర్హులకు చోటు.. నిర్వాసితులకు అన్యాయం చేసిన విషయమై సోమవారం 'ఈనాడు'లో ఈ రాబందులు ఎలా వచ్చాయో శీర్షికన వచ్చిన కథనానికి జిల్లా సంయుక్త కలెక్టరు పి.కోటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎస్. లవన్న ఆరా తీశారు. దీనిపై తహశీల్దారు ఎం.ముక్కంటి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిహారం జాబితాలో పేర్లు లేవని 150 మంది, వివాహిత మహిళలు 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వారిచ్చిన దరఖాస్తులపై ఆర్ఐ, వీఆర్వోలతో బృందాలను ఏర్పాటు చేసి పరిశీలన జరిపిస్తామన్నారు. అనర్హులకు రేషన్, ఆధార్ కార్డులు ఎక్కడ నుంచి వచ్చాయో దృష్టి పెడతామని వివరించారు.

2005 సర్వేలో ఎంత మంది

2005లో పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో సామాజిక ఆర్థిక సర్వే జరిపారు. ప్రతి ఇంటిలో ఎంత మంది నివసిస్తున్నారు అన్న విషయాన్ని పేర్లు, వయసులతో సహా అప్పట్లో నమోదు చేశారు. మొన్నటి వరకు ఆ జాబితాలనే అధికారులు ప్రామాణికంగా తీసుకున్నారు. ఇప్పుడు 2013 భూసేకరణ చట్టం పేరుతో కొత్త జాబితాలు తయారు చేయడంతో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. రూ.వేలు ఖర్చు చేసి ముంపు గ్రామాల్లో ఉన్నట్లు ఆధారాలు చూపిస్తే రూ.లక్షల్లో ప్యాకేజీ వస్తుంది అన్న ధీమా అక్రమార్కుల్లో ఉంది. వచ్చిన దరఖాస్తులు తీసుకుని గ్రామాల్లో పరిశీలన చేస్తారా లేక వారి అసలు మూలాలు వెలికితీస్తారా, నిర్వాసితుల పేరుతో కార్డులు తయారు చేస్తున్న ర్యాకెట్‌ను రెవెన్యూ అధికారులు ఎంతవరకు ఛేదిస్తారో వేచి చూడాలి.

అంబులెన్స్‌లో ప్రసవం: తల్లీబిడ్డ క్షేమం



మహదేవపట్నంలో 108 వాహనంలో ప్రసవించిన శారమ్మ, పక్కనే పసిబిడ్డ

చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలోనే ఆమెకు నొప్పులు అధికమై 108 వాహనంలో ప్రసవించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. చిలుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బర్రే శారమ్మ (22)కు సోమవారం ఉదయం పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. తొలి కాన్పు కావడంతో ఆసుపత్రికి తరలించేందుకు ఆమె బంధువులు 108 వాహనానికి సమాచారమిచ్చారు. ఆకివీడు నుంచి 108 వాహన సిబ్బంది చిలుకూరు చేరుకొని ఆసుపత్రికి తరలిస్తున్నారు. మహదేవపట్నం పరిధిలో ఒక ఐస్‌ఫ్యాక్టరీ సమీపానికి వెళ్లేసరికి 108 వాహనంలోనే ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. అత్యవసర వాహన మెడికల్ టెక్నీషియన్ అహ్మద్ ఆలీషా మహ్మద్, పైలెట్ ఆర్వీ సుబ్బరాజులు సేవలందించారు. ఆ తర్వాత చిలుకూరు గ్రామ పరిధిలోకి వచ్చే యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనంలోనే తల్లీబిడ్డను తీసుకెళ్లారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహరిరాజు, ఏఎన్ఎం శారాగ్రేస్‌తోపాటు ఇతర సిబ్బంది వైద్యసేవలందించారు. సోమవారం రాత్రి 8 గంటల తర్వాత శారమ్మతోపాటు మగబిడ్డ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని గుర్తించి వారిని చిలుకూరుకు పంపించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

తాత్కాలిక బోధకుల సమస్యలపై వినతి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న బోధకుల సమస్యలను పరిష్కరించాలని సదరు ఉద్యోగులు ఎస్ఎస్ఏ పీవో వి.బ్రహ్మానందరెడ్డిని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పీవోకు సోమవారం అందజేశారు. పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, చిత్రలేఖన ఉపాధ్యాయ కొలువులను భర్తీచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తాత్కాలిక బోధకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ పీఓ బ్రహ్మానందరెడ్డి

జాతీయ రహదారుల పక్కకు

మళ్లీ మద్యం దుకాణాలు

సుప్రీం తీర్పుతో ఏర్పాటుకు సన్నాహాలు

భీమవరం



నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ ఆందోళన చేస్తున్న దృశ్యం(పాతచిత్రం)

జాతీయ రహదారి పక్కనే మళ్లీ మద్యం దుకాణాలు రానున్నాయి. తాజాగా ఈ నెల 24న సుప్రీంకోర్టు మరో తీర్పు ఇచ్చింది. జాతీయ, రాష్ట్ర ప్రధాన రహదారులకు 500 మీటర్ల దూరంలో మద్యం దుకాణాల ఏర్పాటును నిషేధిస్తూ ఇచ్చిన తీర్పు నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలో వర్తించదని స్పష్టత ఇచ్చింది. దీంతో జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని జాతీయ రహదారుల పక్కన మళ్లీ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కలిగింది. ఇప్పటివరకు ప్రారంభించకుండా ఉండిపోయిన, ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుకాణాలను జాతీయ రహదారుల పరిధిలోకి మార్చుకొనేందుకు దుకాణదారులు సన్నాహాలు చేస్తున్నారు.

గతంలో రహదారుల పక్కనే మద్యం దుకాణాలు ఏర్పాటు వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయంటూ గతేడాది డిసెంబరులో కేంద్ర సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి నుంచే ఈ దుకాణాలను మార్చాలంటూ తీర్పులో పేర్కొంది. అయితే లైసెన్సు పరిమితి జూన్ నెలాఖరు వరకు ఉండడంతో అప్పటివరకు అవకాశం ఇవ్వాలని కొంతమంది అప్పీలుకు వెళ్లడంతో అప్పటివరకు అవకాశం ఇచ్చింది. జులై ఒకటో తేదీ నుంచి కొత్తవి ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి జాతీయరహదారి, రాష్ట్ర ప్రధాన రహదారులకు 500 మీటర్ల దూరంలో ఈ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఇలా ఏర్పాటు చేయడంలో ఇబ్బందులు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రధాన రహదారులను జిల్లా మేజరు రహదారులగా మారుస్తూ వెసులుబాటు కల్పించింది. ఇది పట్టణాలు, నగరాలు, మండల కేంద్రాల పరిధిలో మాత్రమే ఇలా మార్చింది. అయితే జాతీయరహదారులు కేంద్ర ప్రభుత్వం పరిధి లోనివి కాబట్టి వాటి జోలికి పోలేదు. గతంలో ఉండే దుకాణాలను తొలగించారు. జాతీయ రహదారుల పక్కన అవకాశం లేకపోవడంతో దాని పరిధి దాటి వాటిని ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేశారు. ఇవి కాస్తా నివాసాల మధ్య కు రావడంతో రెండు నెలలుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. జిల్లాలో 474 దుకాణాలు అనుమతులు ఇవ్వగా ఇప్పటికీ 30 దుకాణాలు ఏర్పాటు చేయలేక పోయారు. కొన్ని చోట్ల దుకాణాలు ఏర్పాటు చేయగలిగినా ఆందోళనల కారణంగా తొలగించారు. భీమవరం పట్టణంలో సోమేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలను స్థానికులు నిరసనల కారణంగా మూసేశారు.

భీమవరం ఎక్సైజ్ పరిధిలో దుకాణాల వివరాలు
మొత్తం దుకాణాలు: 238
ఇప్పటివరకు ఏర్పాటు చేసినవి: 213
ఏర్పాటు చేయకుండా ఉండిపోయినవి: 25
జాతీయ రహదారులకు 500 మీటర్లకు అవతల ఏర్పాటు చేసిన దుకాణాలు: 32
రాష్ట్ర ప్రధాన రహదారులకు 500 మీటర్లకు అవతల ఏర్పాటు చేసినవి: 9
జాతీయ రహదారులకు 220 మీటర్లకు అవతల ఏర్పాటు చేసినవి: 56
రాష్ట్ర ప్రధాన రహదారులకు 220 మీటర్లకు అవతల ఏర్పాటు చేసినవి: 53
ఏ రహదారికీ సంబంధం లేకుండా ఏర్పాటు చేసినవి: 40

ఏలూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం పరిధిలో ఇబ్బంది పెద్దగా లేదు. ఏలూరు, తాడేపల్లిగూడెం వంటి పట్టణాల నుంచి జాతీయరహదారి బైపాస్‌లో వెళ్లడం వల్ల పెద్దగా సమస్య తలెత్తలేదు. భీమవరం ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోకి వచ్చేటప్పటికి భీమవరం, పాలకొల్లు, నరసాపురం పట్టణాల నుంచే జాతీయ రహదారులు వెళ్తున్నాయి. పాలకొల్లు, భీమవరం పట్టణాల మీదుగా 165 జాతీయ రహదారి, నరసాపురం పట్టణం మీదుగా 216 జాతీయ రహదారి వెళ్తోంది. గతంలో ఈ జాతీయ రహదారుల పక్కన భీమవరంలో 27, పాలకొల్లులో 11, నరసాపురంలో 15 మద్యం దుకాణాలు ఉండేవి . వీటన్నింటిని ఇతర ప్రాంతాలకు తరలించారు. వీటిలో ఇప్పటికీ 25 దుకాణాలు ఏర్పాటు చేయలేక పోయారు. ఇవే పట్టణాల పరిధిలో 20 బార్లకు 15 ఏర్పాటు చేయగలిగారు. మరో ఐదు ఏర్పాటు చేయలేకపోయారు.

పెరిగిపోయే అవకాశం: గతంలో నిబంధనల ప్రకారం వార్డుల పరిధిలో కొన్ని దుకాణాలకు మాత్రమే అవకాశం ఇచ్చే వారు. ప్రస్తుతం నిబంధనల ప్రకారం పట్టణంలో ఎక్కడైనా దుకాణం ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ నిబంధన ప్రకారం గతంలో కంటే జాతీయరహదారిపై దుకాణాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

గొలుసు దుకాణాలపై దాడులు: మద్యం గొలుసు దుకాణాలు లేకుండా చర్యలు చేపడతామంటూ గతనెల 19వతేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన తరవాత ఎక్సైజ్ అధికారులు గొలుసు దుకాణాలపై దాడులు ఉధృతం చేశారు. భీమవరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం పరిధిలో ఈ 40 రోజుల సమయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా దాడులు చేశారు. 59 కేసులు నమోదు చేశారు. వీటికి సంబంధించి 61మందిని అరెస్టు చేశారు. 103 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 3వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

జాతీయ రహదారి పక్కన దుకాణాల ఏర్పాటుకు అనుమతులు: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి వెసులు బాటు కలిగింది. ఇప్పటిరకు దుకాణాలు ఏర్పాటు చేయకుండా ఉన్నవాటిని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనుకుంటున్న దుకాణాలను మార్చుకోవచ్చని లైసెన్సుదారులకు చెప్పాం. **- కె.శ్రీనివాసు, ఎక్సైజ్ పర్యవేక్షకులు, భీమవరం**

'లోకానంద 'రెడ్డి

- అంకితభావానికి అరుదైన గౌరవం
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక

న్యూస్‌టుడే, దేవరపల్లి

వృత్తిని దైవంగా భావిస్తూ అంకితభావంతో పని చేస్తున్నందుకు అరుదైన గౌరవం లభించింది. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం వరించింది. ఏ పాఠశాలలో పనిచేసినా దాని అభివృద్ధికి కృషి చేయడం, దాతల సహాయంతో సదుపాయాలు కల్పించడం ద్వారా అత్యుత్తమ అవార్డు దక్కింది. దేవరపల్లి మండలంలోని త్యాజంపూడి గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి లోకానందరెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక అయ్యారు. సెప్టెంబరు 5న దిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు.



లోకానందరెడ్డి

పాఠశాల అభివృద్ధే ధ్యేయం

ఏ పాఠశాలలో పనిచేసినా ఆ పాఠశాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా లోకానందరెడ్డి పని చేస్తుంటారు. ప్రస్తుతం పని చేస్తున్న త్యాజంపూడి జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలను సమీకరించడం ద్వారా అనేక సౌకర్యాలను కల్పించారు. ప్రవాసభారతీయుడు సుబ్బారెడ్డి ద్వారా రూ.2 లక్షల విరాళం ఇప్పించారు. దాతల సహాయం తీసుకోవడంతో పాటు సొంతంగా సాయం చేస్తుంటారు. జాతీయ పురస్కారంతోపాటు ఇచ్చే రూ.50 వేల ప్రోత్సాహకాన్ని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించారు.

చదివిన పాఠశాలల్లో కొలువులు

ఈయన స్వగ్రామం కామవరపుకోట మండలం జలపవారిగూడెం. ఈయన తండ్రి సుబ్బారెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బొర్రంపాలెం, యర్నగూడెం, కొమ్ముగూడెం, వీరంపాలెం, కామవరపు కోట, త్యాజంపూడి పాఠశాలలకు బదిలీకావడంతో ఆయా పాఠశాలల్లో ఈయన విద్యాభ్యాసంచేశారు. 1983లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఈయన తాను చదివిన పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పని చేసి ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పారు.

క్రమం తప్పకుండా హాజరు

పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ ఉంటారు. ఈయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. వారిద్దరి పెళ్లిళ్లు జరిగిన రోజు కూడా పాఠశాలకు వచ్చి పాఠాలు చెప్పారు. సొంత పనులున్నా.. అనారోగ్యానికి గురైనా లెక్కచేయక పాఠశాల విధులకు హాజరవుతుంటారు. పనిచేసిన గ్రామంలోని పెద్దలతో సఖ్యతగా ఉంటూ వారి సహాయాన్ని పాఠశాలకు వినియోగించుకుంటూ ఉంటారు.

బాధ్యత మరింత పెరిగింది

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక కావడంతో బాధ్యత మరింత పెరిగిందని లోకానందరెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఉద్యోగ విరమణ చేసే వరకూ చిత్తశుద్ధితో పని చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతానని వివరించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకుంటున్న లోకానందరెడ్డి (దాచిన చిత్రం)

అనేక పురస్కారాలు

లోకానందరెడ్డి గతంలో అనేక పురస్కారాలను అందుకున్నారు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి, 2014లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల్ని అందుకున్నారు. 2005లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు మరికొందరిని ఎంపిక చేసినా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడి పురస్కారానికి మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ఈయన ఒక్కరే ఎంపికయ్యారు. వివిధ సంస్థల ద్వారా అనేక పురస్కారాలను అందుకున్నారు.



వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న లోకానందరెడ్డి (దాచిన చిత్రం)

జగన్ జైల్లో ఖైదీలకు సీఎం అవుతాడేమో?

ఎంపీ మాగంటి మురళీ మోహన్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి జైల్లో ఖైదీలకు ముఖ్యమంత్రి అవుతాడేమో గానీ ఈ రాష్ట్రానికి మాత్రం కాలేడని, దీనికి నంద్యాలలో తెదేపా విజయమే ఉదాహరణ అని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ అన్నారు. ద్వారకా తిరుమల మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల నాటికి జగన్ చెంచల్‌గూడ జైల్లో ఊసలు లెక్కబెట్టుకోవడం ఖాయమన్నారు. ద్వారకాతిరుమలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అటవీ భూమిని డీనోటిఫై చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నిస్తుండగా కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందన్నారు.

ఉభయగోదావరి జిలాల్లో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానన్నారు. అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ఏర్పాటు చేయడానికి సుమారు రూ.2 కోట్లు ఖర్చవుతుందన్నారు. కోటి రూపాయలు తన నిధులు ఇస్తానని, మిగతా సగం ద్వారకాతిరుమల దేవస్థానం నిధులు ఇవ్వమని ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావుని కోరానన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

జిల్లాలో రిజర్వు బ్యాంకు ద్వారా కరెన్సీ నోట్లు తయారు చేయడానికి వాడే పేపర్ తయారీ ఇండస్ట్రీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. తాళ్ళపూడిలోని 120 ఎకరాల్లో రూ.300 కోట్లతో దీన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పోలవరం.. తెలుగు ప్రజల జీవనాడి

ఎంపీ మాగంటి మురళీమోహన్



షెడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

సీహెచ్‌పోతేపల్లి, కొమ్మర (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు తెలుగు ప్రజల జీవనాడి అని, దీన్ని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యుడు మాగంటి మురళీమోహన్ అన్నారు. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం కొమ్మరలో రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయాన్ని పురస్కరించుకొని రాళ్లకుంటలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ద్వారకా తిరుమల మార్కెట్ యార్డులో రూ.22 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నంద్యాల ఉపఎన్నికల్లో విజయాన్ని పురస్కరించుకొని కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా 27 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం 2019లో జరిగే ఎన్నికల్లో విజయానికి స్ఫూర్తిగా ఉంటుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొస్తే గిట్టుబాటు ధరలేక నష్టపోతున్నారన్నారు. రైతు కమిటీలు ఏర్పాటు చేసుకుని నేరుగా వారే పంటను విక్రయించుకుంటే ఆదాయం పొందవచ్చన్నారు. మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోర్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుందన్నారు. ద్వారకాతిరుమల మార్కెట్ యార్డులో రూ.2 కోట్లతో జంబో షెడ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ షెడ్డును రైతులు కల్యాణ మండపంగా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, రైతుల సంక్షేమానికి పాటుపడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని నంద్యాల ఉప ఎన్నికల ద్వారా మరోసారి రుజువు చేశారన్నారు. రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో చంద్రబాబు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేశారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, గ్రామాలను కలిపే బీటీ రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాకలపాటి గాంధీ, భీమడోలు ఏఎంసీ ఛైర్మన్ దూసనపూడి పుల్లయ్యనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు సంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, డీవీఎస్ చౌదరి, ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, భీమడోలు ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటీసీ సభ్యుడు కరణం పెద్దిరాజు, గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు గన్ని గోపాలం, ఘంటా శ్రీనివాసరావు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు

లంబోదరునికి విశేష పూజలు

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా గణనాథునికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. సప్తవర్ణ పుష్పాలతో దివ్యమనోహరంగా అలంకరించారు. ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చాటపర్రు పంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో గణపతికి ప్రీతిపాత్రమైన గరికతో పూజలు చేశారు. సహస్రనామార్చనలు చేశారు. ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. పైడి చింతపాడులోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో స్వామికి వివిధ రకాల పుష్పాలతో పూజలు నిర్వహించారు. ప్రత్తికోళ్ల లంక, గుడివాకలంకలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజలు చేశారు.


నాలుగు గ్రామాల్లోని దరఖాస్తుదారులకు ముఖాముఖీలు

పెదవేగి, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు గ్రామాలకు చెందిన దరఖాస్తు దారులకు స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు సోమవారం నిర్వహించారు. ఏలూరు భారతీయ స్టేట్ బ్యాంకు పరిధిలోని భోగాపురం, బి. శింగవరం, జగన్నాధపురం, కవ్వగుంట గ్రామాలకు చెందిన వారు ముఖాముఖీల్లో పాల్గొన్నారు.

రహదారిపై గోతులా...నూతులా..?

రాకపోకలకు వెతలు ఆదమరిస్తే అంతే సంగతులు

కొవ్వలి, దోసపాడు (దెందులూరు)న్యూస్‌టుడే: ఏలూరు-గుండుగొలను-కొవ్వూరు(ఈజీకే) రహదారిలో దెందులూరు మండలం కొవ్వలి, దోసపాడు గ్రామాల మధ్య పడిన రంధ్రాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటీవల రహదారి మధ్యలో చిన్న రంధ్రం పడింది. దీనిని పూడ్చడానికి సకాలంలో చర్యలు చేపట్టలేదు. వాహనాల రాకపోకలతో రంధ్రం వెడల్పు పెరిగి సొరంగంలా పదడుగులు లోతుకు కోసుకుపోయింది. దీనితో వాహనాలు పక్క నుంచి వెళ్లడంతో పక్కన కూడా రంధ్రం పడింది. ఇది కూడా సొరంగంలా మారింది. సోమవారం ఉదయం ఇందులో లారీ దిగబడి పోయింది. దీనితో పాఠశాల, కళాశాలకు వెళ్లే బస్సులు చాలా సమయం నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయం లేకపోవడంతో బస్సులు వెనక్కి తిరిగి దోసపాడు, ఉండ్రాజవరం మీదుగా వెళ్లాయి. ఆటోలకు తప్ప బస్సులు, లారీలు తిరగడానికి అవకాశం లేకుండా పోయింది. ఆటోలు సైతం ఆచి తూచి వెళ్తున్నాయి. రంధ్రాలు చుట్టూ ఉన్న అండలు జారితే ఆటోలకు కూడా రాకపోకలకు ఉండదు. కొవ్వలి గ్రామస్థులు ఎక్కువ మంది ఈ మార్గం గుండా కొల్లేరులోని పశువుల వద్దకు, పొలాలకు, పశువులకు మేతలు కోసుకురావడానికి ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిపై రంధ్రాలతో ఆందోళన చెందుతున్నారు. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం ఏలూరు నుంచి పోతునూరు వచ్చే ఆర్టీసీ బడి బస్సు నిలిచిపోనుంది. జాతీయ రహదారి నుంచి వస్తే కొవ్వలి గ్రామస్థులకు సేవలు అందవు. కొవ్వలి పెద్ద చెరువు నుంచి వాలకోడుకు వెళ్లే తూమును పూర్తి స్థాయిలో తొలగించి కల్వర్టు కడితే తప్ప సమస్య పరిష్కారం కాదు. దీనిపై ఏఈ శేషుకుమార్ మాట్లాడుతూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రంధ్రాలను పూడ్చడానికి చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా కల్వర్టు నిర్మాణంపై దృష్టి పెడతామన్నారు.





సొరంగాల్లా రంధ్రాలు



నూతుల్లాంటి గోతుల మధ్యలో వెళ్తున్న ఆటో

రాట్నాలమ్మ హుండీ ఆదాయం రూ.12,73,768



హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

రాట్నాల కుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ. 12,73,768 వచ్చింది. సోమవారం అమ్మవారి హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్, ఇన్‌స్పెక్టరు అనురాధల పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. మూడు నెలలకు గాను ఈ మొత్తం ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలు గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

మృతదేహం వెలికితీత



సాయికుమార్ మృతదేహం

మేదినరావు పాలెం, వంగూరు (దెందులూరు) న్యూస్‌టుడే: ప్రమాద వశాత్తు పోలవరం కుడి కాలువలో జారిపడిన కలిదిండి సాయికుమార్(23) మృతదేహాన్ని సోమవారం ఉదయం పెదవేగి మండలం వంగూరు వద్ద బయటకు తీశారు. ఈ నెల 26వ తేదీ రాత్రి బహిర్భూమికి వెళ్లిన సాయికుమార్ ప్రమాద వశాత్తు పోలవరం కుడికాలువలో పడిపోయాడు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆదివారం కాలువలో గాలింపు చర్యలు చేపట్టినా దొరకలేదు. సోమవారం వంగూరు ప్రాంతంలో మృతదేహం పైకి తేలడంతో బయటకు తీశారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వయం ఉపాధికి పోటెత్తిన దరఖాస్తుదారులు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలకు దరఖాస్తుదారులు పోటెత్తారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని ఏలూరు బజారు బ్రాంచి, భీమడోలు బ్రాంచి, ఏలూరు బ్రాంచిల పరిధిలో ఈ ముఖాముఖీలు జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి దరఖాస్తుదారులు రావడంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఆయా గ్రామాల నుంచి సుమారు 500 మంది హాజరయ్యారు. ఎంపీడీవో వేణుగోపాల్, ఆయా బ్రాంచిల మేనేజర్లు శంకర నారాయణ, రామ్‌కుమార్, నాగకుమార్‌లు అభ్యర్థులను స్థాపించే యూనిట్‌లకు సంబంధించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి, గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి జి. గంగన్న, కార్యదర్శి కృష్ణంరాజు, సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారులకు ముఖాముఖీలు నిర్వహిస్తున్న ఎంపీడీవో వేణుగోపాల్, తదితరులు



వేగవరంలో నీట మునిగిన పొలాలు

పొలాలు మునక

వేగవరం(దెందులూరు)న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు దెందులూరు మండలం వేగవరంలోని దేవర చెరువు నీటితో నిండిపోయింది. ఆదివారం ఉదయం నుంచి పలు దఫాలుగా పడిన వర్షంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన నీరు చెరువులోకి చేరింది. దీనితో చెరువు నిండిపోయి నీరు ఎగదన్నింది. దీనితో చెరువుకు ఎగువున ఉన్న పొలాలు ముంపునకు గురయ్యాయి. వరి పంట చివర్లు మాత్రమే కనపడుతున్నాయి. చెరువులో నీరు తగ్గితేనే పొలాల్లోని ముంపు తగ్గుతుంది.

గ్రామదర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. రహదారులను మెరుగుపర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యకు స్పందించిన సర్పంచి దుడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ సీసీ రహదారులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెదపాడు: మండలంలోని అన్ని యాజమాన్యాల కింద ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించినట్లు ఎంఈవో డి.వి. రమణ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఉత్తమమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించినట్లు ఆయన తెలిపారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు



వట్లూరులో నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుని విగ్రహం వద్ద యువకుల నృత్యాలు

వట్లూరు, ఏపూరు, అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో సోమవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఏపూరులో నూజవీడు రోడ్డులో వరసిద్ధి వినాయక మహోత్సవాల్లో మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పూజల్లో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వట్లూరు, అప్పనవీడు, వసంతవాడ తదితర గ్రామాల్లో వినాయకుని ప్రతిమలను గ్రామోత్సవం నిర్వహించి ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్లో యువకులు పాల్గొన్నారు.

ముందూరు(పెదవేగి)న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వినాయకునికి పూజలు కొనసాగుతున్నాయి. ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం చాలా గ్రామాల్లో గ్రామోత్సవాలు చేసి గణనాథుని నిమజ్జనం చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ముందూరు, పెదవేగి, విజయరాయి, కవ్వగుంట, కొప్పాక, తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

దోసపాడు, వేగవరంలో అన్నదానం

వేగవరం, దోసపాడు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం దోసపాడులో అన్నదానం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పోతునూరు, ఉండ్రాజవరం, కొవ్వలి తదితర గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు. వేగవరంలో మార్కెట్ సమీపంలో నెలకొల్పిన విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తిరుమలరావు తదితర యువకులు కమిటీ ఏర్పడి కార్యక్రమం నిర్వహించారు. గోపన్నపాలెం, కొత్తపల్లి తదితర గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	ఫిదా
విజయలక్ష్మివిమ్యాక్స్2	వివేకం
అంబిక లిటిల్	లై
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	వివేకం
సత్యనారాయణ మినీ	ఆనందో బ్రహ్మ
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయిబాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జునరెడ్డి
క్రాంతి	వీఐపి-2

దెందులూరు

పీవీ సింధు కోసం పూజలు

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రజత పతకం సాధించిన పీవీ సింధు కోసం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రాయల విజయ వెంకట భాస్కరరావు, కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు పూజలు చేశారు.

మొండికోడు పథకానికి మహర్దశ

లంక గ్రామాలకు తీరనున్న దాహార్తి

మొండికోడు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: ఎంతో కాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న లంక గ్రామాలకు తాగునీటి సమస్యలు తీరనున్నాయి. లంక గ్రామాల్లో ప్రస్తుతం రెండు మూడు రోజులకొకసారి తాగునీరు సరఫరా అవుతోంది. వేసవిలో అయితే ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఎపుడో రెండు దశబ్దాల కాలం కిత్రం తెదేపా హయాంలో మొండికోడులో సమగ్ర రక్షిత నీటి పథకం నిర్మించారు. ఈ పథకంనకు సంబంధించి మంచినీటి చెరువు రెండు ఫిల్టరుబెడ్లు, సంప్‌లు, ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించారు. మంచినీటి చెరువులోకి గోదావరి నీటిని నింపి ఆ నీటిని ఫిల్టరుబెడ్లు ద్వారా ఫిల్టరు చేసి ట్యాంకులోకి ఎక్కించి అక్కడ నుంచి మండలంలోని మొండికోడు, కోటేశ్వరదుర్గాపురం, మాధవాపురం, గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక, పైడిచింతపాడు, యాగనిమిల్లి గ్రామాలకు పైపులైను ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. దాదాపు 20 వేల మంది ప్రజలకు ఈ పథకం నుంచి తాగునీరు అందిస్తున్నారు. పలు చోట్ల వాల్వులు నిర్మించారు. కొల్లేరు సరస్సు ఆపరేషన్ సమయంలో సరస్సు పరిధిలో అక్రమంగా తవ్విన చెరువులను 2006లో యంత్రాలతో ధ్వంసం చేశారు. దీంతో పలు చోట్ల పైపులైన్లు దెబ్బతిన్నాయి. వాల్వులు మరమ్మతులకు గురయ్యాయి. అంతేకాకుండా ప్రసుతం ఉన్న స్లో శాండ్ ఫిల్టర్‌బెడ్లు సక్రమంగా పనిచేయకపోవటం వల్ల లంక గ్రామాల్లోని ప్రజలకు సరిగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపధ్యంలో లంక గ్రామాల ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని గత ఏడాది దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి రూ.7 కోట్లు నిధులను ఆయన మంజూరు చేయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ఉన్న ఫిల్టర్‌బెడ్లు, సంప్‌లు, పైపులైన్లు మార్పుచేయటం, మొండికోడు, ప్రత్తికోళ్లలంక బీసీకాలనీ, పైడిచింతపాడులో 3 ఎంఎల్‌డీ పరిమాణం గల ఓవర్‌హెడ్‌ట్యాంకులు నిర్మాణం చేపట్టనున్నారు. పనులు చేపట్టేందుకు టెండరు ప్రక్రియ పూర్తి అయ్యింది. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టే ఈ పనులను ఓ ఏజెన్సీకి అప్పగించారు. దీనికి సంబంధించి త్వరలోనే పనులు చేపట్టనున్నారు. మొండికోడు సమగ్ర రక్షిత నీటి పథకంనకు సంబంధించి పనులు పూర్తయితే ఏలూరు మండలంలోని లంక గ్రామాలకు తాగునీటి సమస్య తీరుతుంది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మురళీకృష్ణ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ మొండికోడు సీపీడబ్ల్యుస్కీంనకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తిఅయింది. టెండరు దక్కించుకున్న ఏజెన్సీ త్వరలో పనులు చేపట్టనుంది. అందుకు అవసరమైన సాంకేతిక పరమైన అనుమతులు అందాయి. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



మొండికోడు సమగ్ర రక్షిత నీటి పథకం



కొక్కిరపాడు: నంద్యాలలో తెదేపా విజయంపై ప్రదర్శన

నంద్యాల విజయంపై తెదేపా సంబరాలు

కొక్కిరపాడు, అప్పనవీడు, నాయుడుగూడెం (పెదపాడు), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించడంపై మండల వ్యాప్తంగా తెదేపా శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నాయి. అప్పనవీడులో తెదేపా నాయకుడు వేమూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. కొక్కిరపాడులో సర్పంచి పామర్తి రంగారావు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో కలపర్రు జాతీయ రహదారి వరకు ప్రదర్శన నిర్వహించారు. నాయుడుగూడెం తెదేపా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు మండలంలో...

దెందులూరు, పోతునూరు, శ్రీరామవరం, గోపన్నపాలెం(దెందులూరు)న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలలో తెదేపా అభ్యర్థి గెలుపొందడంతో మండలంలోని పలు గ్రామాల్లో తెదేపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. శ్రీరామవరంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మోత్కూరి నరసింహశోభన్‌బాబు(నాని) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టపాసులు కాల్చి వేడుకలు చేసుకున్నారు. దెందులూరులో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పెదవేగి మండలంలో..

విజయరాయి(పెదవేగి)న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ నాయకులు, కార్యకర్తలు విజయరాయిలో టపాసులు కాలుస్తూ ప్రదర్శన చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెదేపా చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ప్రజలు తిరుగులేని ఆధిక్యాన్ని అందించారని పలువురు తెలిపారు. కార్యక్రమంలో పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న తహశీల్దారు సత్యనారాయణ

మీకోసంలో తొమ్మిది వినతులు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తొమ్మిది వినతులు వచ్చాయి. తహశీల్దారు సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన వారి నుంచి తహశీల్దారు వినతులు స్వీకరించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

దెందులూరు గ్రామానికి చెందిన ఎం.దాసు, చెంగు నాగమ్మలు ఇంటి రుణం కోసం వినతులు ఇచ్చారు. మేదినరావుపాలెం గ్రామానికి చెందిన పండూరి రాఘవ, జొన్నకూటి సుశీల, ఉండ్రాజవరానికి చెందిన సందక సూర్యనారాయణ, రామారావుగూడెం గ్రామానికి చెందిన కాలి ఆనందరావు, ములకాల రాటాలు, కొవ్వలికి చెందిన బొప్పన నాగేశ్వరరావులు ఇంటి రుణం కోసం వినతులు ఇచ్చారు. దెందులూరుకు చెందిన వై.యాకోబు గ్రామంలో ఎస్సీ ప్రాంతంలో డ్రెయిన్‌లు సక్రమంగా లేవని, వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. గంగన్నగూడెం గ్రామానికి చెందిన ఏవీఎస్ ఫణిరాజు తదితర రైతులు పుంత వివాదాన్ని పరిష్కరించాలని కోరారు.

పెదపాడులో స్పందన కరవు

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరవైంది. ప్రజల నుంచి ఎటువంటి అర్జీలు రాలేదని తహశీల్దార్ జి.జె.ఎస్.కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు

అగ్రహారం (ఏలూరు సాంస్కృతిక), న్యూస్‌టుడే: హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అగ్రహారంలోని వైఎంహెచ్‌ఏ హాలులో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 40 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యశిబిరాన్ని సంఘం అధ్యక్షుడు మోదుగు కృష్ణారావు ప్రారంభించారు.

వ్యయం ఘనం.. ఫలితం శూన్యం

ఫలితమివ్వని వర్మీ కంపోస్టు కేంద్రాలు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులతో వ్యవసాయం సాగును ప్రోత్సహించటంతో పాటు మేలు రకమైన పంట దిగుబడులు సాధించాలనే ఉద్దేశ్యంతో రైతులకు మంజూరు చేసిన వర్మీ కంపోస్టు కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ధనం లక్షలాది రూపాయలు వృథా అవుతున్నది. రైతులకు వాటిపై సరైన అవగాహన లేకపోవటం, అధికారుల మధ్య సమన్వయం లోపించటం, సరైన పర్యవేక్షణ కొరవడటం వల్ల ఫలితంగా ప్రభుత్వ ధనం లక్షలాది రూపాయలు వృథా అవుతోంది. వర్మీ కంపోస్టు తయారీకి ఐకేపీ ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది వర్మీకంపోస్టు వల్లే కలిగే ప్రయోజనాలు గురించి గ్రామాల్లో రైతులకు వివరించి అర్హులైన రైతులను ఎంపిక చేసి వారి సమాచారాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అధికారులకు అందచేశారు. ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది వర్మీ కంపోస్టు తయారీకి సంబంధించి క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వెళ్లి పనులను పర్యవేక్షించటం, పనులు పూర్తికాగానే అందుకు సంబంధించి కూలీలకు వేతనాలు, మెటీరియల్ సొమ్మును ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. తయారీ పూర్తి అయిన తరువాత వాటిని సక్రమంగా రైతులు వినియోగిస్తున్నదీ లేనిది పర్యవేక్షించాల్సి ఉంది. కానీ క్షేత్రస్థాయిలో ఆ దిశగా ముందుకు సాగటం లేదు. ఏలూరు మండలంలో 60 వర్మీ కంపోస్టు యార్డులను ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించారు. ఒక్కో దానికి కంపోస్టుకు రూ.21వేలు చొప్పున లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 40 వర్మీ కంపోస్టులకు బిల్లులు చెల్లించారు. ఇంకా 20కి చెల్లించాల్సి ఉంది. ఈ లెక్కన 60 వర్మీ కంపోస్టులకు రూ.12.60 లక్షలు అంచనాలు తయారు చేశారు. వీటిలో పూర్తయిన 40కి రూ.8.40 లక్షలు చెల్లించారు. బిల్లులు అయితే చెల్లించారు గానీ క్షేత్రస్థాయిలో వాటిని రైతులు ఏవిధంగా వినియోగిస్తున్నారో పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఫలితంగా అవి నిరుపయోగంగా మారుతున్నాయి. వాస్తవానికి వాటిలో వానపాములను పెంచి వాటిని నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేసి ఆ ఎరువును పంటపొలాల్లో వినియోగించి నాణ్యమైన పంట దిగుబడులు సాధించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. కానీ కొన్ని చోట్ల రైతులు పశువుల పాకలో ఏర్పాటు చేసి వాటిని పశువులకు గడ్డిమేత వేసే గాడి కింద వినియోగిస్తున్నారు. మరి కొంత మంది ఇతర ఉపయోగాలకు వినియోగిస్తున్నారు. ఈక్రమంలో కొన్ని చోట్ల నిధులు దుర్వినియోగం అయినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల సామాజిక తనిఖీల్లో తనిఖీ బృందం సభ్యులు అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న వాటిని గుర్తించారు. ఈ విషయమై ఐకేపీ ఏపీఎం వెంకట్రావును న్యూస్‌టుడే వివరణ కోరగా లబ్ధిదారుల జాబితా తయారీ వరకు వెలుగు సిబ్బంది గుర్తించి ఉపాధిహామీ పథకం అధికారులకు అప్పగించారు. వర్మీకంపోస్టుల నిర్మాణంవాటికి బిల్లులు చెల్లింపు ప్రక్రియంతా ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులదేనని తెలిపారు. ఉపాధిహామీ పథకం ఏపీఓ మల్లేశ్వరరావును న్యూస్‌టుడే వివరణ కోరగా గతంలో నిర్మించిన వాటికి బిల్లులు చెల్లించాం. ప్రస్తుతం వాటిని సెర్ప్‌కు అప్పగించారు. ఇటీవల సామాజిక తనిఖీలో పనులు పూర్తికాకుండా అసంపూర్తిగా ఉన్న వాటికి చెల్లించిన బిల్లుల తాలుకా సొమ్ము రికవరీ చేయాలని మండలస్థాయి ప్రజావేదికలో అధికారులు ఆదేశించారు.



శనివారపుపేటలో నిరుపయోగంగా ఉన్న వర్మీ కంపోస్టు కేంద్రం

అన్నదానం

లక్ష్మీపురం(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం లక్ష్మీపురంలోని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, సభ్యులు, రైతులు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీపురం, పెదవేగి, తదితర గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

దెందులూరు, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. దెందులూరులోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిని మిగిలిన వారితో కలపడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం సాయంత్రం తరగతులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.



తరగతి గదిని పరిశీలిస్తున్న ఎంఈవో సత్యనారాయణ

శ్రీవారి ట్రస్టుల అభివృద్ధికి రూ.2.50 లక్షల విరాళం



దాత ఎస్.ఎస్.ఆర్.ఎన్.వి.ఎం.శాస్త్రికి నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ దుర్గారావు



దాత చెరుకూరి వెంకటగోపాలకృష్ణకు నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ రామాచారి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ట్రస్టుల అభివృద్ధికి భక్తులు రూ.2.50 లక్షలను విరాళాలుగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్.ఎస్.ఆర్.ఎన్.వి.ఎం.శాస్త్రి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష, గోసంరక్షణ ట్రస్టుకి రూ.50 వేలను సామవేదం రామసూర్య నారాయణ పేరున ఆలయ ఏఈఓ దుర్గారావుకు సోమవారం అందజేశారు. అలాగే విజయవాడకు చెందిన చెరుకూరి వెంకట గోపాలకృష్ణ శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళాన్ని మరో ఏఈఓ రామాచారికి అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు దాతలను అభినందించి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ప॥గో॥జిల్లా ఉంగుటూరు మం॥లంలో కైకరం గ్రామంలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న 2009 HT మోడల్ Tata Ace లీజుకు కాని అమ్మకానికి కాని కలదు. Cont: 95818 29708.

ట్రాక్టర్స్ అమ్మకమునకు కలవు. 2016 మహీంద్రా 475 Di, 2016 Eicher 380, 2015 మహీంద్రా 475 Di, జయలక్ష్మి ఆటోకన్సల్టెన్సీ నారాయణపురం. సెల్: 95051 82958.

BUSINESS SERVICES

ఏలూరు SAAJAN Gents Wear షాప్ క్లోజింగ్ సేల్స్, 20%, 40%, 50%. R.R.పేటలో 2 స్టేర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 94405 39932.

BUSINESS OFFER

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిస్ట్రర్డ్ కంపెనీ. సంప్ర॥ 91548 29851.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్ లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో. మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

HOUSE FOR SALE

ఏలూరు-వట్లూరు మినీబైపాస్ రోడ్‌కి అతిచేరువలో 2 స్టేర్స్ డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగు మరియు ఖాళీస్థలంతో విడివిడిగా లేదా ఏకమొత్తంగా అమ్మకమునకు కలదు. 73963 62815.

LAND FOR SALE

ఏలూరుకు 5K.M. దూరంలో జంగారెడ్డిగూడెం రోడ్-రోడ్‌కు ఆనుకొని గాలాయిగూడెం దగ్గరలో 50 సెంట్లు భూమి, 40 కొబ్బరి మొక్కలు గలది అమ్మకము. ✆ 94906 49097.

PLOT FOR SALE

నరసాపురం టౌన్, రుస్తుంబాదాలో చర్చి ఎదురుగా వీధిలో చ॥గ॥ 1310, చ॥గ॥ 200 స్థలంలు బ్యాంక్ వేలం ద్వారా తక్కువ ధరకు అమ్మబడును. సం॥ 70130 74801.

253Sq.Yds in Nidadavole. West Face. 6000/- Per Sq.Yd. Near Bhimunidora Thumu Road. Contact: 9703994466.

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

తణుకు- చివటంరోడ్ గమిని స్పిన్నింగ్ దగ్గర ఐశ్వర్యనగర్‌లో పడమర రోడ్, ఉత్తరం పార్క్ 330 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 77320 03310.

REPAIRS

LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.

TO-LET

COMMERCIAL

ఏలూరు – R.R. పేట అతిధి హోటల్ రోడ్ సిండికేట్ బ్యాంక్ ప్రక్కన బిల్డింగ్‌లో ఒక్క పోర్షన్ & 2 షాప్స్ అద్దెకు కలవు. ✆ 94401 80657, 99492 26900.

JOBS

Wanted Computer or Tab Operators Qul: any Degree or Inter Pass or Fail. Field Work Cont: 96666 78145.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ఏలూరులో ప్రముఖ మొబైల్ నెట్‌వర్క్ ఆఫీసు నందు పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్, వాక్ చాతుర్యం, చొరవ, ఉత్సాహం కలిగి డిగ్రీ పాసైన స్త్రీ అభ్యర్థులు, స్థానికులు కావలెను. సంప్ర॥ 98485 82834.

శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు వార్కి 6వ తరగతి పాసై 26 సం॥లోపు వయస్సు వర్కర్లు కావలెను. జీతం రోజుకి రూ. 300, పర్మినెంటు 3 సం॥లకు జీతం నెలకి రూ. 13,000.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

ఏలూరు 1 టౌన్‌లో గల ఐడియా షోరూంలో పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్ (10), ఫ్రంట్ డెస్క్ ఎగ్జిక్యూటివ్స్ (10), (F.D.E.) ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (10). అ: ఏదైనా డిగ్రీ లేక అనుభవం ఉన్న వారు. ✆ 98480 07516.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont:7893866238

Idea కంపెనీ నందు జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాలలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. జీతం: 10 to 12 వేలు, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. ✆ 98481 03196.

Idea కంపెనీ నందు ఏలూరు నగరంలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. శాలరీ 10 వేలు to 12 వేలు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉండవలెను. ✆ 98481 03805.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17-25 సం.లు Call: 09632199883

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

హైదరాబాదులోని కళాశాలలో క్లీనింగ్ సెక్షన్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మంచి వేతనము, ఉచిత వసతి & భోజనం కలదు. Ph: 9666654534

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు Sep.15న AC యాత్ర, దసరాకి Sep. 26న పూరి 5 రో. యాత్ర. లక్ష్మీ టూర్స్, ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3.59 పై॥

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3.59 పై॥

క్షీరారామంలో విశేష పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా విశేషంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు. కళారాధన నివేదనలో భాగంగా పూరూరుకు చెందిన ఎన్.యజ్ఞనారాయణచే శివపురాణం చెప్పారు. భక్తుల ఆర్థిక సహకారంతో ఆలయంలో అఖండ అన్నసమారాధన చేశారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

5న ఉపాధ్యాయులకు సన్మానం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు ఏపీవైఎస్ఆర్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సుధీర్, పి.సాంబశివరావు తెలిపారు. 5న మధ్యాహ్నం 2 గంటలకు చింతలపూడి ఏఎంసీ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆళ్ల నాని తదితర ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 88 రిటైల్ ధర -103, చికెన్ విత్ స్కిన్ - 144, చికెన్ స్కిన్‌లెస్ - 170



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.105
బొచ్చె	– రూ.110
మోసు	– రూ.60
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.350
పండుగొప్ప	– రూ.370
పీతలు	– రూ.550

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.700
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.380
50 కౌంటు	– రూ.340
60 కౌంటు	– రూ.320
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.240
90 కౌంటు	– రూ.230
100 కౌంటు	– రూ.210

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 4000
మోడల్(సగటు)	రూ. 3000
కనిష్ఠం	రూ. 1500

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,300
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

పొగాకు ధరలు



జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో సోమవారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	182	105	159.47
గోపాలపురం	182	109	164.40
కొయ్యలగూడెం	185	109	162.61
జంగారెడ్డిగూడెం–1	197	108	171.28
జంగారెడ్డిగూడెం–2	190	100	159.93

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	28–08–17	26–08–17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,830	రూ. 27,785
24 క్యారెట్ల బంగారం	రూ. 29,770	రూ. 29,720
వెండి కిలో	రూ. 39,500	రూ. 39,000



వసతి.. రూ.500: నవంబరు 1నుంచి డిసెంబరు 22వరకు ఖాళీలున్నాయి.

రూ.100: నవంబరు 1 నుంచి డిసెంబరు 22 వరకు ఖాళీలున్నాయి.

రూ.50: ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): అక్టోబరు 12, 16, 25 నుంచి డిసెంబరు 22 వరకు ఖాళీలున్నాయి.

దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 30నుంచి సెప్టెంబరు 1 వరకు, 6నుంచి 8వరకు, 10నుంచి 18 వరకు, 20, 21, 22, 25, 26, అక్టోబరు 2 నుంచి 5వరకు, 9నుంచి 13వరకు, 15నుంచి నవంబరు 30వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073

ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

గెలిస్తే రాజు... ఓడితే భటుడు

(మొదటిపేజీ తరువాయి) రూ. 30 లక్షలు పందెం కట్టి నష్టపోయినట్లు సమాచారం. తెదేపా గెలిచింది కానీ అతడు మాత్రం లక్షల్లో సొమ్మును పోగొట్టుకున్నాడు. ఇదే రీతిలో ఏలూరు, నరసాపురం, పాలకొల్లు, ఆకివీడు, తణుకు ప్రాంతాల్లో కూడా పందేలు జోరుగా జరిగాయి. పందేలు అనగానే మొదటి నుంచి ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లోనే జరుగుతుంటాయి. కానీ ఈ సారి దానికి భిన్నంగా పలు గ్రామాల్లో సైతం పందేలు జోరుగా జరిగాయి. భీమవరం పట్టణానికి అత్యంత చేరువలో ఉన్న ఒక గ్రామంలో కొంత మంది యువత కలిసి వైకాపా గెలుస్తుందని లక్షల్లో పందెం కట్టి సొమ్మును పోగొట్టుకున్నారు. వారంతా పందేలు కాయడంలో అంత అనుభవం ఉన్నవాళ్లు కూడా కాదు. కేవలం పార్టీపై అభిమానంతో అత్యుత్సాహంతో కాసి చేతులు కాల్చుకున్నారు.

జోరుగా సాగిన కోసు పందేలు

ఆరంభంలో రెండు పార్టీలపై సమానంగా జరిగిన పందేలు ఎన్నికలు సమీపించే కొద్దీ కోసు పందేలుగా మారిపోయాయి. అంటే వైకాపా గెలుస్తుందని పందెం పట్టిన వ్యక్తి రూ. 1 లక్ష ఇస్తే తెదేపా గెలుస్తుందని పట్టిన వ్యక్తి రూ. 1.50 లక్ష ఇవ్వాలి. వైకాపా గెలిస్తే తెదేపా తరపున వ్యక్తి అదనంగా మరో రూ. 50 వేలు ఇవ్వాలి. అదే తెదేపా గెలిస్తే వైకాపా వ్యక్తి రూ. లక్ష మాత్రమే ఇస్తారన్నమాట. ఇది క్రమంగా ఒకటిన్నర కోసు నుంచి రెండు వరకు మారిపోయింది. అంటే తెదేపా వైపు పందెం రాయుళ్లు మొగ్గు చూపారు. అధికార పార్టీ కాబట్టి తప్పకుండా గెలుస్తుందనే ధీమాతో ఆ పార్టీ తరపున హెచ్చు పందాలు కాశారు. తెదేపాకి 10వేలు మెజారీ వస్తుందని తర్వాత 15వేలు మెజార్టీ వస్తుందని కూడా పందేలు సాగాయి. ఎన్నికలు జరిగిన తర్వాత రోజు తెదేపా 20వేల ఓట్లు మెజరిటీతో గెలుస్తుందని కూడా పందేలు జరిగాయి. కొందరైతే ఎట్టి పరిస్థితుల్లోను 10వేలకు మించి మెజార్టీ తెదేపాకి రాదని పందేలు కాసి చేతులు కాల్చుకున్నారు. ఇలా గెలుపు మీదే కాదు మెజార్టీపైన కూడా జోరుగా పందేలు జరిగాయి. పందేలు కాసేందుకు తూర్పుగోదావరి జిల్లా కోనసీమ నుంచి, జిల్లాలోని నరసాపురం నుంచి, కృష్ణాజిల్లాలోని కైకలూరు ప్రాంతం నుంచి కూడా భీమవరం వచ్చినట్లు సమాచారం. చాలా వరకు పందేలు వ్యవహారం అంతా చరవాణిలోనే నిర్వహించేస్తున్నారు. దీంతో పందేలు విరివిగా కాసే వారికి తప్ప సామాన్యులకు ఈ విషయాలు పూర్తిగా తెలిసే అవకాశం లేకుండాపోయింది. తీరా పందెంలో సొమ్ములు పోగొట్టుకున్నాక ఆ విషయం కాస్తా బయటకు పొక్కుతోంది. కానీ పందెం పట్టిన వాళ్లలో రాజకీయ, వ్యాపార రంగాల్లో ప్రముఖులు ఉండటంతో పూర్తి విషయాలు బయటికి రావడం లేదు.

క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడా స్ఫూర్తితో విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయరు కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ భరతావని నుంచి విచ్చేసిన పలువురు క్రీడాకారులు, క్రీడాధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో ఓడినా నిరాశపడకుండా విజయం వైపు పయనించాలన్నారు. విజయవాడ నగరానికి క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ వంటి పలు జాతీయ పోటీలు నిర్వహించారన్నారు. ఆర్చరీలో నగరానికి చెందిన స్వర్గీయ చెరుకూరి లెనిన్, వెన్నం జ్యోతిసురేఖ, చదరంగంలో అర్జున, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి రాణించి నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు.

పేద రైతుకు అందని బీమా

(మొదటిపేజీ తరువాయి) అదేతేదీతో ముగిసింది. ఈనెల 21 వరకూ మాత్రం రుణాలు తీసుకునే రైతులకు గడువు ఉండేది. ఆ సమయంలో దీనిని గుర్తించినకలెక్టర్ భాస్కర్ వీరికి కచ్చితంగా రుణాలు ఇచ్చినట్లయితే కౌలుదార్లు కూడా రుణాలు తీసుకున్న వారి జాబితాలో ఉంటారని దీనివల్ల వారు ప్రీమియం చెల్లించి ప్రకృతి విపత్తుల సమయంలో ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారని చెప్పారు. ఆ తరువాత ఈనెల 21తో గడువు కూడా ముగిసింది. ఉన్నతాధికారులు ఇంత స్పష్టంగా చెప్పినా కూడా రుణాలు పెద్దగా ఇవ్వలేదు. దీంతో రుణం వల్లగాని, రుణం తీసుకోకపోయినా చెల్లించే విధానం ద్వారాగాని.. ఈ రెండు పద్ధతుల్లో కూడా ప్రీమియం చెల్లించలేక పోయారు. కేవలం సాగు ధ్రువీకరణ పత్రాలు ఇస్తే ప్రీమియం చెల్లించే అవకాశం ఉండగా దీనిపై వ్యవసాయశాఖ పెద్దగా అవగాహన కల్పించలేదు. కరపత్రాలు, ఇతర మాధ్యమాలు ద్వారా వీరికి ప్రచారం చేశామని చెబుతున్నా వాస్తవానికి వీరికి ఇప్పటికీ సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారానే సమాచారం చేరుతుంది. ఈ విధానాన్ని పక్కన పెట్టడం వల్ల పెద్దగా ప్రీమియం చెల్లించాలనే విషయం కూడా చాలామంది రైతులకు తెలియదు. దీంతో తూతూమంత్రంగా దీనిని ఉపయోగించుకున్నట్లుగా కనిపిస్తుంది. దీనిపై లీడ్‌బ్యాంక్ మేనేజర్ సూర్యారావు 'ఈనాడు'తో మాట్లాడుతూ బీమా గడువు 21తో ముగిసిందని, అంతకుముందు బ్యాంకులు, వ్యవసాయశాఖ కూడా ఫసల్‌బీమాపై ప్రచారం కూడా నిర్వహించామన్నారు. ఇకనుంచి గ్రామాలవారీగా సమావేశాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

బీమా విషయం అసలు తెలియదు...



నేను 10 ఎకరాలు కౌలుకు చేస్తున్నాను. సాగుకు బయట నుంచి అప్పు తీసుకురావాల్సిందే. ఏదైనా ప్రకృతి విపత్తులు సంభవిస్తే పరిహారం ఇచ్చేవారులేరు. మాకు బ్యాంకులు రుణం ఇవ్వడంలేదు. కొత్త బీమా పథకం విషయం మాకు తెలియదు. అధికారుల వద్దకు వెళ్లి పత్రాలు రాయించుకుంటే బీమా కట్టే అవకాశం ఉంటే కచ్చితంగా బీమా కట్టేవాళ్లం.

- తేటగుళ్ల శ్రీను, ఏలూరు

పంట పోయినా పరిహారం లేదు...



నేను ఎకరాకు రూ.30 వేలు రుణం ఇచ్చారు. దీనిలోంచి బీమా కూడా కట్టించుకున్నారు. ఇలాగే ప్రతీసంవత్సరం చెల్లించుకుంటున్నారు. కానీ ఇప్పటివరకూ ఏ సంవత్సరం కూడా పరిహారం వచ్చిన దాఖలాలులేవు. ఏదైనా ముంపు వస్తే మాత్రం వచ్చి ఫోటోలు తీస్తున్నారు. అయినా ఉపయోగం లేకుండా పోయింది.

- కట్టా వెంకటేశ్వర్రావు, పోణంగి

అసలు ప్రయోజనాలు చెప్పిన వారేరి...



నేను 11 ఎకరాలు చేస్తున్నాను. దీనిలో 7 ఎకరాలు సొంతపొలంకాగా మిగిలింది కౌలుకు చేస్తున్నాను. అయితే మాకు నీటి కొరత ఎక్కువగా ఉంది. పంటలకు రుణాలు ఇస్తున్నా కూడా బీమాలో ఉన్న ప్రయోజనాలను మాకు తెలపడం లేదు. మాకు నీరు ఆలస్యంగా రావడం వల్ల పంట పోయినా, పంటలు నీరందక ఎండిపోయినా కూడా పరిహారం వస్తుందని చెప్పిన వారు ఎవరూలేరు. రైతులయిన మాకు వివరంగా చెబితే కచ్చితంగా మేం బీమా చెల్లించేవారం

- సుబ్బారావు, పోణంగి,

మెరుగైన పద్ధతులతో పీతల సాగులో అధిక దిగుబడులు

మత్స్యశాఖ సంయుక్త సంచాలకురాలు అంజలి



రైతుశిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మత్స్యశాఖ సంయుక్త సంచాలకురాలు అంజలి

తూర్పుతాళ్లు, న్యూస్‌టుడే: పీతల సాగులో మెరుగైన పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని మత్స్య శాఖ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ అంజలి రైతులకు సూచించారు. నరసాపురం మండలం తూర్పుతాళ్లలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఎఫ్‌డీబీ సౌజన్యంతో పీతలు, పండుగప్ప చేపల సాగులో వినూత్న పద్ధతులపై నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సాంకేతికతను అందిపుచ్చుకొని ఉత్పాదకతను పెంచుకోవాలన్నారు. సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఆర్థికంగా స్థిరపడటానికి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వపరంగా రాయితీలు అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా రైతులకు సూచనలు ఇస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోనలో పెట్టెల్లో పీతలు సాగు చేస్తున్నారని, మంచి ఫలితాలు సాధించారన్నారు. జిల్లాలో తూర్పుతాళ్లలో ఈ సాగును ప్రయోగాత్మకంగా చేపట్టారన్నారు. శిక్షణ పొందిన రైతులు కోరితే క్షేత్ర పర్యటనకు కాట్రేనికోన తీసుకెళ్లడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఫణి ప్రకాష్ మాట్లాడుతూ పండుగప్ప, పీతల సాగులో నూతన పద్ధతులు, సాంకేతిక విధానాలను వివరించారు. అనంతరం తూర్పుతాళ్లలో ప్రయోగాత్మకంగా చేస్తున్న పెట్టెల్లో పీతల సాగును పరిశీలించారు. రైతు నుంచి విషయాలు తెలుసుకొని సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి చామకూరి సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు పుచ్చకాయల తిరుపతమ్మ, రైతులు కరింశెట్టి బాబి, రామకృష్ణ, కటకంశెట్టి మాణిక్యాలరావు, కరింశెట్టి చినముత్యాలరావు, కృష్ణస్వామి, సత్యనారాయణ, ఎడీలు కె. రమణకుమార్, అప్పల్రాజు, ఎఫ్‌డీవోలు ఏడీ ఏడుకొండలు, వి.సత్యనారాయణ, ఎల్‌ఎల్ రాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా శ్రేణుల సంబరం

(మొదటిపేజీ తరువాయి) మాత్రమేనని, అలాగే ప్రతీ కుటుంబానికి ఎంతోకొంత ప్రయోజనం చేకూర్చేదిశగా తెదేపా ప్రయత్నం చేసిందని, దీనిలో చాలామందికి ఇప్పటికే ప్రయోజనం దక్కిందని వివరించారు. ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ కూడా ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇలా అన్ని అంశాల్లో కూడా జిల్లాలోని కార్యకర్త నుంచి నాయకుల వరకూ ఈ ఫలితాలపై గంపెడాశలు పెట్టుకున్నారు. వారి ఆశలకు తగ్గట్లుగానే ఫలితం కూడా 27 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నంద్యాల గెలుపు సంబరాలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జరిగాయి. పాలకొల్లు, కొవ్వూరు, ఏలూరు, భీమవరం, తణుకు, ఉంగుటూరు, ఉండి, తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాలుస్తూ విజయదరహాసం చేశారు. ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల హడావిడిలో ఉండటంతో వారు ఈ సంబరాల్లో నేరుగా పాల్గొనలేదు. వేర్వేరు ప్రకటనలు, ప్రచార మాధ్యమాల ద్వారా తమ వాణి వినిపించారు.

'చంద్రబాబుపై నమ్మకమే గెలిపించింది'

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రజలకు నమ్మకం ఉన్నందునే నంద్యాల ఉప ఎన్నికలో తెదేపాను గెలిపించారని తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెదేపా పాలనపై ప్రతిపక్ష నాయకుడు జగన్ చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిని కాల్చివేయాలి, ఉరితీయాలి అంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రజలపై ప్రభావం చూపాయని పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికల ఫలితాలే రేపు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని సీనియర్ నాయకుడు, భీమవరం నియోజకవర్గ మాజీ కన్వీనర్ గాదిరాజు బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు రాజకీయాల కన్నా అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందుకే తెదేపాకు పట్టం కట్టారని అన్నారు.

పశ్చిమాన.. తెలుగు వెలుగు..!

యలమంచిలి, న్యూస్‌టుడే

గోదారి అలలు.. మాటల గలగలలు.. మర్యాద రామన్నల పలకరింపులు... మనసును హత్తుకొనే ముచ్చట్లు... సున్నితమైన హాస్యం... ఆగ్రహానికీ మర్యాద అద్దే వెట'కారం'... పశ్చిమ సొంతం. ఆతిథ్యానికి అమ్మభాషకు పుట్టిల్లు గోదారి గడ్డ. అన్నపూర్ణ ఒడిలో గోదారమ్మ ఉగ్గుపాలతో రంగరించి పోసే తేనెలొలుకు తేట తెనుగు. పైరుగాలి పాటై పలికితే... గోదారి పరవళ్లు పల్లె పదాలై పల్లవిస్తాయి. చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు హాస్యాన్ని చిలకరించినా... అనంత్ శ్రీరామ్ పాటై పలికినా తెలుగు ప్రభ కొనసాగింపే. గోదారి యాస.. తెలుగు శ్వాస ఇక్కడి జీవన సరళిలో అంతర్భాగం. కళ ఏదైనా అందులో తెలుగును అగ్రస్థానంలో నిలిపిన ఘనత పశ్చిమవాసులకే దక్కుతుంది. ఎల్లా వెంకటేశ్వరరావు తెలుగు మృదంగాన్ని ప్రపంచానికి వినిపించినా... షణ్ముఖ ఆంజనేయరాజు, మద్దాల రంగస్థలంపై ఆడినా ఆ ఖ్యాతి జిల్లా సొంతమే. విశ్వవ్యాప్తంగా తెలుగుకు పట్టాభిషేకం చేసిన మాండలిన్ శ్రీనివాస్, గజల్ శ్రీనివాస్ గోదారమ్మ ముద్దుబిడ్డలే. జిల్లాకు చెందిన అడవిబాపిరాజు చిత్రకారుడిగా, రచయితగా తెలుగుతల్లి సిగలో మెరిసిన రారాజుగా నిలిచారు. పినిశెట్టి శ్రీరామమూర్తి రచనైనా, అల్లు రామలింగయ్య నటనైనా, దాసరి దర్శకత్వమైనా తెలుగు తెరకు పశ్చిమ ప్రముఖులు అద్దిన వెండి జిలుగులే. భాషోద్యమాలకు బరిగా నిలిచిన జిల్లాలో తెలుగు సంస్కర్తలకు కొదవలేదు. తెలుగు వెలుగులు ఎన్నడూ అలవలేదు. చరితెంతో ఘనముగా ఆనవాళ్లే బలముగా వారసత్వ ఫలముగా వర్ణించలేని గర్వముగా పశ్చిమ గడ్డపై తెలుగు ఆనాటి నుంచి ఈనాటి వరకూ వికసిస్తూనే ఉంది.



సంభాషణలతో సరిపోదు...

పెనుగొండ, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయంలో అన్ని స్థాయిల్లో తెలుగు మాధ్యమం తప్పనిసరి చేయాలి. ఇంజినీరింగ్, వైద్య విద్యా కోర్సులలో తప్పని సరిగా అన్ని సంవత్సరాల్లో తెలుగును ఒక సబ్జెక్టుగా ప్రవేశ పెట్టాలి. డిగ్రీ స్థాయిలో ప్రస్తుతం రెండో సంవత్సరం, నాలుగో సెమిస్టర్ నుంచి ఐదు, ఆరు సెమిస్టర్లలో విధిగా తెలుగు నేర్పించాలి. మాతృ భాషను రక్షించేందుకు కేవలం సంభాషణలతో సరిపోదు. పాఠ్యాంశాలు తెలుగులో చదివించినప్పుడే ఈ భాష సజీవంగా చిరకాలం వెలుగొందుతుంది.



- డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు, తెలుగు శాఖాధిపతి, ఎస్.వి.కె.పి. డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల, పెనుగొండ

తెనుగు ఆయన జీవితం...



ఆచంట, పెనుగొండ, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యంతో పెనవేసుకున్న బంధం ఎంఆర్‌వీ సత్యనారాయణమూర్తిది. తెలుగు భాష ఔన్నత్యానికి ఆయన చేస్తున్న కృషి అమోఘమని చెప్పాలి. పెనుగొండకు చెందిన ఆయన రచయిత, కవి, భాషా ప్రచారకుడిగా జిల్లా వాసులకు సుపరిచితుడు. ప్రైవేటు పాఠశాలలో చిరుద్యోగిగా జీవితం ప్రారంభించి పదవీ విరమణ పొందిన ఆయన 31 ఏళ్ల నుంచి తెలుగు సాహితీ సేవలో తరిస్తున్నారు. 1986లో రమ్యసాహితీ సమితిని స్థాపించి, నేటికీ ఎన్నో సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు 300 కవితలు, 200 కథలు, 7 కవితా సంపుటులు, 2 నాటిక సంపుటులు ఆయన ప్రచురించారు. ఆకాశవాణిలో 20 కథలు, 20 నాటికలు, దూరదర్శన్‌లో పలు కవితలు ప్రసారమయ్యాయి. సమితి తరఫున 15 పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. సాహితే భూషణ్, అక్షర తపస్వీ, సాహిత్యరత్న బిరుదులు ఆయన సొంతం. ఇందిరాప్రియదర్శిని, ఆంధ్ర రత్నం, విశాఖ ఆణిముత్యం, ఉగాధి పురస్కారాలూ ఆయనను వరించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షుడు ఆయన అందిస్తున్న సేవలు తెలుగుకు కొత్త శొభగులు అద్దుతున్నాయి.

ప్రతి పలుకలో మాధుర్యం

దేశ భాషలందు తెలుగులెస్సని
తెలుగు మాధుర్యం కడుగొప్పని
తెలుగులో మూడు జ్ఞానపీఠాలు
సాధించిన గొప్ప కవిపండితులు
విశ్వనాథ, సి.నా.రె, భరధ్వాజలు..!

ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు
ఆముక్త మాల్యదల తెలుగువెలుగు
గురజాడ అడుగుజాడ తెలుగువెలుగు
గిడుగు తెలుగు ప్రగతికి పట్టిన గొడుగు!

'అమ్మా, నాన్న' పదాల పలుకుబడిలోనే
తెలుగు మాధుర్యం పలుకుపలుకులో
తేనెలు ఒలికిస్తూ ఉరుకుతుంది!

తెలుగువాడిగా పుట్టి తెలుగులోనే బ్రతికి
తెలుగును తూలనాడి పరభాష పంచచేరక
తెలుగును వెలిగించి,
ఆ వెలుగులు అందరికీ పంచి

తెలుగుతనానికి పట్టం కట్టాలి!
తెలుగువెలుగు పూలమాలల్ని
తెలుగుతల్లి కంఠసీమని అలంకరించాలి!!

- నమ్మి కనకనాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు, కవి, పెనుగొండ.



ఆచంట, న్యూస్‌టుడే

వెండి తెరపైనా... మెరిపించారు...

పాలకొల్లు, న్యూస్‌టుడే: మన మాతృభాష ఔన్నత్యానికి ప్రాణం పోసింది తెలుగు చలన చిత్ర పరిశ్రమనే చెప్పాలి. అమ్మ భాషను బతికిస్తూ, సరికొత్త నిర్వచనం చెప్పడంతోపాటు దశదిశలా తెలుగు వెలుగులు విరజిమ్మటంలో ఈ రంగం కీలక భూమికనే పోషించింది. అటువంటి రంగంతో పెనవేసుకున్న బంధం మన జిల్లాదనే గర్వంగా చెప్పుకోవచ్చు. ఇక్కడి అచ్చ తెలుగు పదాలు, గోదావరి యాసతో రచయితలు మాటల గారడీలనే చేసేస్తున్నారు. నాటి తరం నుంచి నేటి తరం వరకూ ఎందరో మహానుభావులు పశ్చిమ గడ్డపై నుంచే తమ ప్రస్థానం ప్రారంభించి వివిధ రంగాల్లో రాణిస్తూనే తెలుగు కమ్మదనాన్ని చాటారు. తెలుగు భాషలో అత్యధిక చిత్రాలకు దర్శకునిగా పనిచేసి గిన్నిస్ రికార్డు సృష్టించిన దివంగత దాసరి నారాయణరావు దర్శకునిగానే కాకుండా అందరి మదిలో నిలిచిపోయే పాటలు ఎన్నో రాశారు. మేఘసందేశం వంటి ఆర్ట్ చిత్రం తెరకెక్కించిన ఘనత ఆయనది. తెలుగు భాష కీర్తిని అనేక సందర్భాల్లో చాటి చెప్పారు. ఊహకందని తెలుగుదనం ఉట్టిపడే బొమ్మల సృష్టికర్త, దర్శకుడు బాపు, హాస్యాన్ని పండించిన జంధ్యాల వంటి వారు తెలుగు భాషకు ప్రాణం పోశారు. ముత్యాలు వస్తావా.. అడిగింది ఇస్తావా.. అంటూ పాట ద్వారా హాస్యపు జల్లులు కురిపించిన దివంగత అల్లు రామలింగయ్యది ఈ జిల్లానే. లంచానికి అమ్యామ్యా అంటూ ఓ చిత్రంలో పలికిన పలుకులు నేటి తరానికి చిరస్థాయిగా గుర్తిండి పోయాయి. దర్శకుడు కోడి రామకృష్ణ రూపొందించిన ప్రతి చిత్రంలోనూ తెలుగు లోగిళ్లలో ఉండే అప్యాయతలు కనిపిస్తుంటాయి. మాటల కోటలు కట్టి వాటికి హాస్యపు తోరణాలు చుట్టిన చింతపల్లి రమణ, బాహుబలి చిత్రంలో పచ్చబొట్టేసిన పాట ద్వారా మాతృభాషలోని మాధుర్యాన్ని, లాలిత్యాన్ని, చణకులను అందరికి రుచి చూపించిన గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్‌ది మన ప్రాంతమే. ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకునిగా నిలిచిన రవిరాజా పినిశెట్టి, ఎస్.ఎస్. రవిచంద్ర, రేలంగి నరసింహారావులది ఈ జిల్లానే. జాతీయ స్థాయి దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, కృష్ణవంశీ, వి.వి. వినాయక్, రాంగోపాల్‌వర్మ, తివిక్రమ్, దివంగత ఇ.వి.వి. సత్యనారాయణ, శ్రీకాంత్ అడ్డాల, శేఖర్ కమ్ముల, మోహన్‌కృష్ణ ఇంద్రగంటి తదితరులు తెలుగు దనాన్ని ఉట్టిపట్టే చిత్రాలను అందించారు. సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి, ఎం.ఎం. శ్రీలేఖ ఎందరో నటీనటులు తెలుగు భాష ప్రాముఖ్యతకు పాటుపడిన వారే. తెలుగు కళా నైపుణ్యత సృష్టికర్తలు అడ్డాల చంటి, పబ్లిసిటీ ఈశ్వర్,లు మన జిల్లావారే.





మాతృభాష పరిరక్షకుడు 'బిరుదుగడ్డ'

విద్యాబోధన చేస్తున్న నాగేశ్వరరావు



జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: పశ్చిమ తోటలో తెలుగు సేద్యం చేస్తున్న అలుపెరుగని శ్రామికుడు బిరుదుగడ్డ నాగేశ్వరరావు. నిరంతర బోధకుడు... అవార్డుల సాధకుడు.. మాతృభాషలో నిర్వహించిన పోటీల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డుల పంట పండిస్తూ నేటితరానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు. మరుగున పడిన శతక పద్యాలను విద్యార్థులతో కంఠస్థం చేయించి వాటి విలువలను తెలియచేస్తున్నారు బిరుదుగడ్డ. పచ్చికుండ మీద గీసిన గీతల్లా, బాల్య దశలో నైతిక విలువల గురించి పిల్లల మనోఫలకాలపై రాస్తే చిరకాలం చెరగవంటున్నారు. తాను పనిచేసే ఉన్నత పాఠశాలలోని ఏడుగురు విద్యార్థులు ఆలవోకగా వందలాది పద్యాలను చెబుతున్నారంటే అది ఆయన ఘనతనే చెప్పాలి.

పద్యం నేర్పిస్తారిలా..

విద్యార్థులకు తెలుగుభాష రుచి చూపించి, వారిలో అభిరుచిని పెంచటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన చెబుతున్నారు. పాఠశాలలోని 6 నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై చెప్పటంతోపాటు, తెలుగు కావ్యాల్లోని పద్యాలను, శతక పద్యాలను వారితో కంఠస్థం చేయిస్తున్నారు. పిల్లలకు అప్పుడప్పుడూ పద్య పఠన పరీక్షలు నిర్వహిస్తూ ప్రముఖ రచయితల పుస్తకాలు, బయోగ్రఫీ పుస్తకాలు బహుమతులుగా ఇస్తూ వారిలోని సాహిత్య ప్రతిభకు పదును పెడుతున్నారు.



నాగేశ్వరరావును సత్కరిస్తున్న కొండిన్న సేవా సమితి ప్రతినిధులు (దాచినచిత్రం)



తెలుగు తోటమాలి....



చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు

వీరవాసరం, న్యూస్‌టుడే: తెలుగు సాహితీ వనంలో పూసిన పారిజాతం చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు. జిల్లాకు చెందిన ఆయన తెలుగు భాషాభివృద్ధికి విశేష సేవలందించి జాతీయ కవిగా గుర్తింపు పొందారు. 19వ శతాబ్దం చివర, 20 శతాబ్దం మొదట్లో తెలుగు భాషలో ఆయన చేసిన రచనలు, రాసిన నాటకాలు, కవితలు ప్రజలను చైతన్య వంతులను చేశాయి. చిలకమర్తి పంతులు సుమారు 100కు పైగా గ్రంథాలు, నాటకాలు, నవలలు రచించారు. వీటిలో కొన్ని ముద్రణకు నోచుకోలేదు. ఈయన రచనల్లో కీచకవధ, ద్రౌపదీపరిణయం, గయోపాఖ్యానం, సీతాకళ్యాణం, పారిజాతాపహరణం, రఘుకుల చరిత్ర, కర్పూర మంజరి మొదలైన రచనలు ప్రశిద్ధమైనవి. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో చిలకమర్తి మనోరమ, దేశమాత, సరస్వతి వంటి పత్రికలను నడిపి దేశంలో ఏమి జరుగుతుందో ప్రజలకు తెలిసేలా చేశారు. 1942లో బిపిన్ చంద్రపాల్ గోదావరి జిల్లాల్లో పర్యటించినప్పుడు ఆయన ఉపన్యాసాలను చిలకమర్తి అనువదించేవారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు పెరవలి మండలం ఖండవల్లిలో జన్మించారు. ఆయన వీరవాసరం గ్రామంలో చాలా కాలం నివాసం ఉన్నారు. చిలకమర్తి వీరవాసరంలో నివశించిన ఇంటిని ఇటీవలే తొలగించారు. చిలకమర్తి పేరుతో వీరవాసరం గ్రామంలో ఒక పార్కు కూడా ఉంది. స్థానిక గ్రంథాలయంలో చిలకమర్తి రచనలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. చాలా మంది యువత ఆయన రచనలను నేటికీ చదువుతుంటారు.



చిలకమర్తి నివసించిన ఇల్లు

పరిపాలనలో వెలగాలి



యలమంచిలి, న్యూస్‌టుడే: సంస్కృతి అనేది చక్కని శరీరమైతే దానికి జీవం భాష. తెలుగు భాషా వికాసం కోసం మూడు దశాబ్దాలుగా నేను చేస్తున్న కృషి వృథా కాలేదనుకుంటున్నాను. తెలుగు గజల్ వింటే భాషపై మమకారం పుట్టుకొస్తుంది. తెలుగు పదం సొగసు గజల్ వినపడుతున్నపుడు కనపడుతుంది. 150 భాషల్లో గజళ్లు పాడినా తెలుగు గజల్ పాడుతున్నపుడు లభించే హాయి వేరుగా ఉంటుంది. ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే ఉండే విధంగా చూడాలి. తెలుగు భాష కోసం ప్రతి ఒక్కరూ ఆరాటపడాలి. **- డాక్టర్ గజల్‌శ్రీనివాస్**

వ్యవహారిక భాషగా...



సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: తెలుగు వ్యవహారిక భాషగా మెరవాలి. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఆంగ్లంలోనే వస్తున్నాయి. దుకాణాల పేర్లు సైతం ఆంగ్ల అక్షరాల్లోనే రాస్తుండటం అన్యాయం. తల్లిదండ్రులు కూడా అమ్మా, నాన్న అని పిలిపించుకొనే మాతృభాషలో ఉన్న కమ్మదనాన్ని మరిచిపోతున్నారు. తమిళనాడు పాఠశాలల్లో మొదటి పిరియడ్‌గా తమిళం ఉంటుంది. తెలుగు భాష ఔన్నత్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ మంత్రిని నియమించాలి. ఆయన రాష్ట్రంలోని భాషావేత్తలను, పండితులను, కవులను, ఉద్యమకారులను సమావేశపరిచి తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలి. అన్ని జిల్లాల్లోనూ అధికార భాషా సంఘం శాఖలను పునరుద్ధరించాలి. **- ఎస్.ఆర్.భల్లం, కవి, సాహితేవేత్త,**

పదిలో ఫలితాలు లెస్స

విద్యార్థులు



లింగపాలెం, న్యూస్‌టుడే : తేటతెనుగు గీతిక గోదారి భాషని... తమ బాసని జిల్లా విద్యార్థులకు కూడా నిరూపిస్తున్నారు. గడిచన నాలుగేళ్ల కాలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సైతం తెలుగుపై తమకున్న మక్కువను చెప్పకనే చెప్పారు. పదో తరగతి ఫలితాల్లో మంచి గ్రేడు పాయింట్లు రావాలంటే తెలుగును విస్మరించకూడదని వారు చెబుతున్నారు. మాతృభాషపై మమకారం ఉంటే అమ్మ ఆశీస్సులు ఉన్నట్లేనని అంటున్నారు. ఫలితాల్లో ముందుండాలంటే తెలుగులో రాణించక తప్పదని తెలుగు పండితులు సూచిస్తున్నారు. జిల్లాలో ఉత్తీర్ణతా శాతాన్ని పరిగణలోకి తీసుకుని తెలుగుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న అధికారులు సైతం తెలుగు భాషపై విద్యార్థులు మరింత పట్టుసాధించాలని, అందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాల్సి ఉందని వెల్లడిస్తున్నారు.


గడిచిన నాలుగేళ్లలో పదో తరగతి పరీక్షల్లో తెలుగు భాషలో విద్యార్థులు సాధించిన ఫలితాలను పరిశీలిస్తే..

సంవత్సరం	పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణతా శాతం
2013-14	44,622	43,417	97.30
2014-15	47,529	46,761	98.38
2015-16	48,374	47,910	99.04
2016-17	48,222	42,435	88


పట్టు బిగిస్తే... మెట్టు ఎక్కుతాం...

నిడదవోలు, న్యూస్‌టుడే


వచ్చిండన్నా... వచ్చాడన్నా... వరాల తెలుగు ఒక్కటేనన్న... అని శంకరంబాటి చెప్పినట్లు... తెలుగు యాసేదైన వాసిగా విజ్ఞాన సముపార్జన చేయటం ముఖ్యం. పోటీ పరీక్షల్లో నెగ్గుకు రావాలంటే అమ్మ భాషలో పట్టుపట్టాల్సిందే. సిక్కోలు చిన్నోడు రోణంకి గోపాలకృష్ణ సివిల్స్ ఫలితాల్లో మెరిశాడంటే... అది తెలుగింటి ముచ్చటే. మాతృభాషలో చదివే అంశాలు మనసుకు హత్తుకుంటాయని, తేలికగా గుర్తుండి పోతాయని నిపుణులు కూడా చెబుతున్నారు. పరీక్షల్లో ఉత్తమ గ్రేడులు సాధించాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం వరించాలన్నా విద్యార్థులు, యువత తెలుగుపై పట్టుసాధించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిడదవోలు పట్టణంలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో 100 మంది విద్యార్థులతో 'న్యూస్‌టుడే' సర్వే నిర్వహించింది. అయితే చాలా మంది విద్యార్థులు చిన్న ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పలేకపోయారు.




ప్రశ్న: తెలుగుభాషలో అచ్చులెన్ని?
జవాబు: 16
చెప్పినవారు / చెప్పలేని వారు



ప్రశ్న: ఎవరి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుతారు.?
జవాబు: గిడుగు రామ్మూర్తిపంతులు
చెప్పినవారు / చెప్పలేని వారు



ప్రశ్న: తెలుగుభాషలో కవిత్రయం అని ఎవరినంటారు?
జవాబు: నన్నయ్య, తిక్కన్న, ఎర్రాప్రగడ



ప్రశ్న: కన్యాశుల్కం నాటకాన్ని రాసింది ?
జవాబు: గురజాడ అప్పారావు

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...

బిట్టు: ఎందుకు?

కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...

బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.

కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?

రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!


- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?

a



b



c



ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?


ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.

జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.



- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **ఒకే ఒకటి:** 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం


చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a



చిన్నవెంకన్న సన్నిధిలో..

అందుబాటులో లేని భోజన సదుపాయం పట్టించుకోని దేవస్థానం అధికారులు

ఆకలి కేకలు





మూత పడిన క్యాంటీన్



నూతనంగా నిర్మించిన క్యాంటీన్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

చినవెంకన్న అనుగ్రహం కోసం భక్తిశ్రద్ధలతో శేషాచల పర్వతంపై కొలువుదీరిన శ్రీవారి క్షేత్రానికి వచ్చిన భక్తులు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నారు. స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు ఆకలితో అలమటిస్తున్నారు. అల్పాహారం, భోజన సదుపాయం అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు. కొండ దిగువనున్న ప్రైవేటు క్యాంటీన్లను ఆశ్రయిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు కొండపై కాంట్రాక్టు పద్ధతిలో నిర్వహించిన క్యాంటీన్ ప్రస్తుతం గడువు పూర్తవడంతో మూత పడింది. ఫలితంగా అల్పాహారం, భోజన సదుపాయం భక్తులకు అందుబాటులో లేకుండాపోయింది. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సాధారణధరకే భక్తులకు అల్పాహారం అందించాలన్న నిబంధన ఉన్నా దేవస్థానం అధికారులు ప్రస్తుతం అమలు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఏప్రిల్ నుంచి క్యాంటీన్ మూత

కలియుగ ప్రత్యక్ష దైవం చినవెంకన్న కొలువుదీరిన ద్వారకాతిరుమల క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. తిరుపతి తిరుమలలో స్వామి వారికి చెల్లించే మొక్కులను ఇక్కడా చెల్లించవచ్చు. అందుకే భక్తులు వేల సంఖ్యలో ఇక్కడికొచ్చి మొక్కులు చెల్లిస్తుంటారు. ఉదయమే స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని దర్శనం చేసుకున్న భక్తులు, వివాహాది శుభకార్యాలకొచ్చి ఇక్కడ రూములు, కాటేజీలు బుక్ చేసుకున్న భక్తుల సౌకర్యార్థం దేవస్థానం కొండపై క్యాంటీన్ ఏర్పాటు చేసింది. బహిరంగ వేలం పాట ద్వారా హెచ్చు పాటదారుడికి కేటాయించి భక్తులకు టిఫిన్, భోజనాన్ని అందుబాటులో ఉంచింది. సాధారణ ధరలకే ఇవి భక్తులకు అందేలా ధరలను నిర్ణయించింది. రెండేళ్లకొకసారి వేలంపాట నిర్వహించే వారు. క్యాంటీన్ ద్వారా దేవస్థానానికి నెలకు రూ. 2.96 లక్షలు ఆదాయం వచ్చేది. ఈ ఏడాది ఏప్రిల్‌తో క్యాంటీన్ కాల పరిమితి పూర్తికావడంతో మూత పడింది. అప్పటి నుంచి వేలంపాట ద్వారా దీనిని ఎవరికీ కేటాయించలేదు. ఈకారణంగా దేవస్థానానికి గత నాలుగు నెలలుగా లక్షల రూపాయలు అద్దెరూపంలో నష్టం వాటిల్లడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయం లేక భక్తులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

ఆకలేస్తే కొండ దిగాల్సిందే

బస్సుల్లో ఆలయానికి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్న తర్వాత అల్పాహారం కోసం కొండ దిగువకు వెళ్లి ప్రైవేటు హోటళ్లను ఆశ్రయించాల్సి వస్తోంది. అల్పాహారం చేసిన తర్వాత తిరిగి కొండపైకి రావాల్సి వస్తోంది. ఇలా అధిక ధరలకు అల్పాహారం, భోజనాలు కొనుగోలు చేయడంతో పాటు కొండపై నుంచి కిందికి, కింద నుంచి పైకి తిరగడానికి ఆటోలను ఆశ్రయిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కార్లు, లారీలు, ప్రైవేటు బస్సుల్లో ఆలయానికి వచ్చిన భక్తులు, గదులు, కాటేజీలు బుక్ చేసుకున్న భక్తులకూ అవస్థలు తప్పడంలేదు. ఇదే అదనుగా సత్రాల్లోని గుమస్తాలు కొందరు కొండ దిగువన హోటళ్ల యజమానులతో కుమ్మక్కై అధిక ధరలకు భక్తులకు భోజనాలు, అల్పాహారాలు పంపిణీ చేస్తున్నారు. అధిక ధరలకు అందజేయడం ద్వారా గుమస్తాలు కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణ ఉంది.

రెండేళ్లయినా ప్రారంభించడం లేదు

చిన వెంకన్నను దర్శించుకోవడానికి వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సాధారణ ధరలకే వారికి అల్పాహారం అందించడానికి దేవస్థానం రూ. 2.5 కోట్లు వెచ్చించి అల్పాహారశాలను నిర్మించింది. రెండు సంవత్సరాల క్రితమే పనులు ప్రారంభించినా ఇంకా పనులు పూర్తికాలేదన్న కారణాలతో నిరుపయోగంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దాన్ని ప్రారంభించి అల్పాహారం, భోజనాలను అందుబాటులో ఉంచాలని భక్తులు కోరుతున్నారు.

అల్పాహారం అందుబాటులో లేక ఇబ్బంది



మా బంధువులందరం కలిసి ట్రాక్టరును కిరాయికి మాట్లాడుకొని ద్వారకా తిరుమలకు వచ్చాం. చినవెంకన్నను దర్శించుకున్న తర్వాత అల్పాహారం చేయడానికి క్యాంటీన్ కోసం వెతికాను. కొండపై ఎక్కడా అల్పాహారం దొరకలేదు. స్థానికులను అడిగితే కొండ కిందకెళ్లి చేయాల్సిందేనని చెప్పారు. ఆటోలో కిందికి వెళ్లి టిఫిన్ చేశాను. ఈ క్రమంలో చాలా ఇబ్బందులు పడ్డాం.

- బొర్రా సింహాద్రి, భక్తుడు

భోజన సౌకర్యం కల్పించాలి



కొండపై క్యాంటీన్ లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండ దిగువన ఉన్న హోటళ్లల్లో అల్పాహారం, భోజనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దేవస్థానం తగని చర్యలు తీసుకొని తక్కువ ధరలకు భక్తులకు వాటిని అందుబాటులో ఉంచాలి.

- కోమటి నాగేశ్వరరావు, భక్తుడు

అల్పాహార శాలను ప్రారంభించాలి



సాధారణ ధరలకే భక్తులకు అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన అల్పాహార శాలను త్వరగా ప్రారంభించి వినియోగంలోకి తీసుకు రావాలి. లేదంటే క్యాంటీన్ ఎక్కడ ఉందని వెతికే క్రమంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగానూ నష్టపోతున్నారు.

-పి.ప్రసాద్, భక్తుడు

పాటదారులు ముందుకు రాకనే ఆలస్యం

క్యాంటీన్ ఏర్పాటుకు ఇప్పటివరకు ఆరు సార్లు బహిరంగ వేలం పాట నిర్వహించాం. పాడుకోవడానికి గుత్తేదారులు ఎవరూ ముందుకురాలేదు. అందుకే కొంత ఆలస్యమైంది. ఈ ఏడాదికి సంబంధించి త్వరలో వేలం పాట ఏర్పాటు చేస్తాం. హెచ్చుపాటదారుడికి కేటాయించి క్యాంటీన్‌ను నడిపేలా చర్యలు తీసుకుంటాం.

- వేండ్ర త్రినాథరావు, ఈఓ, ద్వారకాతిరుమల దేవస్థానం



కేకు కోసి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జవహర్

ఈ విజయం ముఖ్యమంత్రి కష్టార్జితం: మంత్రి జవహర్

కొవ్వూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదెపా విజయం పూర్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టార్జితమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. తెదెపా ఘన విజయాన్ని పురస్కరించుకొని మంత్రి తన కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకొన్నారు.

నీతిమంతమైన పాలనకే పట్టం

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: నీతిమంతమైన పాలనకే నంద్యాల ప్రజలు పట్టంకట్టారని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఏలూరులో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష నేత జగన్ విచక్షణారహితంగా ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. ప్రచారంలో ఇష్టానుసారంగా మాట్లాడిన రోజాను కూడా ప్రజలు తిరస్కరించారన్నారు. అనంతరం ఆమె కేకు కోసి మిఠాయిలు పంచారు.

ప్రభుత్వ హామీలు వెంటనే అమలు చేయాలి



ఎస్సీలతో మాట్లాడుతున్న తిరుపతి ఎంపీ వరప్రసాద్‌రావు

గరగపర్రు (పాలకోడేరు), న్యూస్‌టుడే: సాంఘిక బహిష్కరణకు గురైన గరగపర్రు దళితులకు వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తిరుపతి వైకాపా ఎంపీ వి.వరప్రసాదరావు కోరారు. గరగపర్రు ఎస్సీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ స్థానిక దళితులు సోమవారం రిలే దీక్షలను యనమదుర్రు డ్రెయిన్ గట్టుపై ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని వరప్రసాదరావు సందర్శించి స్థానికులతో మాట్లాడారు. నాలుగు నెలలుగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎస్సీలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఇటువంటి ఘటన జరగడం దారుణమన్నారు. గరగపర్రు దళితులకు అండగా ఉండేందుకు అవసరమైన న్యాయ పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు ఎన్.రాజ్‌గోపాల్, జి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత వ్యతిరేక విధానాలు మానుకోవాలి

తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎస్సీలపై దాడులు, వెలి సంఘటనలు అధికమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆరోపించారు. గరగపర్రు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ సోమవారం దళితులు చేపట్టిన రిలే దీక్షలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, డీహెచ్‌వీఎస్ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణ్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలయ్యేవరకు దీక్షలు కొనసాగిస్తాం

గరగపర్రు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని దీక్ష చేస్తున్న పోరాట కమిటీ నాయకుడు ఎరిచర్ల రాజేష్ తెలిపారు. రాష్ట్ర మంత్రుల బృందం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ లాంఛనాలతో ఏర్పాటు చేయాలని, సాంఘిక బహిష్కరణకు గురైన అన్ని కుటుంబాలకు పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో చికిలే సత్యం, బాబురావు, టి.అన్నామణి, పాలపర్తి సౌభాగ్యం, రోజా, విపర్తి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



గరగపర్రులో దళితుల రిలే దీక్షలను ప్రారంభిస్తున్న వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

మిలియన్ మార్చ్‌కు మద్దతు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ఏపీటీఎఫ్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఐ.రాజగోపాల్, షేక్ సాబ్జీ వేర్వేరు ప్రకటనల ద్వారా తెలిపారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛను విధానాన్ని అమల్లోకి తెచ్చే వరకు పోరాటాలను సాగిస్తామని చెప్పారు.

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని పాలంగికి చెందిన బొద్దాని ఆదినారాయణ(బుజ్జి) హత్య కేసులో నిందితుడు పల్లా వెంకటేష్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పు వచ్చినట్లు ఎస్సై కె.గంగాధరరావు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పాలంగికి చెందిన బొద్దాని ఆదినారాయణ 2014లో హత్యకు గురయ్యాడు. అతని తల్లి సీతామహలక్ష్మి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిపై ఫిర్యాదు చేశారు. అప్పుడే పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు పంపారు. నేరం రుజువు కావటంతో తణుకు కోర్టు ముద్దాయికి జీవితఖైదు, రూ.రెండు వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.

ఉపకార వేతనాల దరఖాస్తుకు 31 వరకు గడువు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు వసుధ ఫౌండేషన్ ద్వారా ఉపకార వేతనాలను పొందేందుకు ఈనెల31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆసంస్థ ప్రతినిధులు ఆర్ఎస్ హరనాథ్, సీహెచ్ శ్రీనివాస్‌లు తెలిపారు. పదోతరగతిలో 8.0 జీపీఏ, ఇంటర్‌లో 80శాతం మార్కులు, ఎంసెట్/నీట్‌లో 50 వేల లోపు ర్యాంకు సాధించి బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎం.ఫార్మసీ తదితర ఉన్నత విద్యాకోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు 94401 81550 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

19 నుంచి దసరా సెలవులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు సెప్టెంబరు 19 నుంచి 30వ తేదీ వరకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ తెలిపారు. ఈ మేరకు ఆర్‌సీ నెంబరు 3 సోమవారం జారీ అయిందని పేర్కొన్నారు. విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షలను సెప్టెంబరు 11 నుంచి 18 వరకు నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తశతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

Star maa — **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — **ఉదయం:** 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

రైతేరాజు


మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.


చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.

నివారణకు..

- ★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
- ★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
- ★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
- ★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
- ★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, అర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, హేలహర్వి

బ్యాంకు సిబ్బంది పేరుతో మోసం

దేవరపల్లి, న్యూస్‌టుడే: బ్యాంకు సిబ్బందిమంటూ ఫోన్ చేసి ఖాతా వివరాలు కనుక్కొని ఖాతాలోని సొమ్మును మాయం చేసిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేశామని దేవరపల్లి ఎస్సై పి.వాసు తెలిపారు. దేవరపల్లికి చెందిన అడ్డాల లక్ష్మీనరసింహం అనే మహిళ ఏటీఎం కార్డు కోసం స్థానిక ఎస్‌బీఐ బ్రాంచిలో దరఖాస్తు చేసుకున్నారన్నారు. కార్డు తీసుకున్నాక గుర్తు తెలియని వ్యక్తి బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నానని చెప్పి ఏటీఎం నంబరు అడిగి మీ సెల్‌కు మెసేజ్ వస్తుంది ఆ నంబరు చెప్పమంటే ఆమె చెప్పిందన్నారు. ఆ వివరాల ఆధారంగా రూ.24,998లను ఖాతా నుంచి మాయం చేశాడన్నారు. ఒకసారి రూ.19,999, మరోసారి రూ.4,999 తీసుకున్నాడని ఇచ్చిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఉపకారవేతన పరీక్షకు దరఖాస్తులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష (నేషనల్ టాలెంట్ సెర్చి ఎగ్జామినేషన్)కు హాజరు కావాలనుకునే విద్యార్థులు సెప్టెంబరు 18వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎస్ గంగాభవాని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈల నుంచి గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని చెప్పారు. పరీక్ష రుసుం కింద రూ.200 చలానా రూపంలో చెల్లించాలన్నారు. www.bseap.org వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. చలానా చెల్లించేందుకు సెప్టెంబరు 20 వరకు గడువు విధించారని తెలిపారు. దరఖాస్తు చేసిన విద్యార్థుల ఎన్ఆర్‌లను, చలానులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెప్టెంబరు 22వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. ఎన్‌టీఎస్ఈ పరీక్షను నవంబరు 5న నిర్వహిస్తారని తెలిపారు.

విద్యుత్తు ఉద్యోగుల సమ్మె నోటీసు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలంటూ విద్యుత్తుశాఖ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చారు. సోమవారం ఉదయం ఏలూరులో జిల్లా విద్యుత్తుశాఖ కార్యాలయం వద్ద ఒప్పంద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సెప్టెంబరులో సమ్మెకు వెళ్తామని ఎస్ఈ సత్యనారాయణరెడ్డికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రామ్ మాట్లాడుతూ విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులందరినీ రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికులంతా ఏకతాటిపై నిలిచి సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి పి.కిషోర్, విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు పి.సత్యనారాయణ, డి.శ్రీనివాసరావు, బి.పెద్దిరాజు, ఆదినారాయణ, నారాయణస్వామి, క్రాంతికుమార్, కె.రాజేష్, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చేయూత

'ఈనాడు' కథనానికి స్పందించిన దాతలు

ఉండి, న్యూస్‌టుడే: జీవన గమనంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులు లావణ్య, ఝాన్సీ, దాసులను ఆర్థికంగా ఆదుకునేందుకు దాతలు ముందుకొచ్చారు. ఉండి ఏఎంసీ అధ్యక్షుడు సాగిరాజు సాంబశివరాజు, తహశీల్దార్ వై.దుర్గాకిశోర్, గృహనిర్మాణ శాఖ డీఈఈ జి.నాగరాజులు రూ.10 వేల చొప్పున; లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరనాథరాజు, కాగిత మహంకాళి, కోశాధికారి కామరాజుతోపాటు లయన్స్ క్లబ్ ముఖ్య ప్రతినిధులు మరో రూ.6 వేలతో కలిపి రూ.36 వేల మొత్తాన్ని ఆ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకార సంఘంలో డిపాజిట్ చేశారు. ఉండి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఉండి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు గాదిరాజు వెంకటేశ్వరరాజు, కార్యదర్శి మహంకాళి అధ్యక్షతన జరిగిన సభలో దాతలు సాంబశివరాజు, దుర్గా కిశోర్, నాగరాజు మాట్లాడారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథలైన చిన్నారులు లావణ్య, ఝాన్సీ, దాసుల దీనస్థితిపై 'ఈనాడు'లో ఈనెల 22న ప్రచురితమైన 'విధి రాత.. తారుమారైన తలరాత' కథనానికి స్పందించి తాము వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చామని తెలిపారు. మహిళా కమిషన్‌తో పాటు ఐసీడీఎస్ అధికారులు ఈ చిన్నారులను తణుకులోని చిల్డ్రన్ హోమ్‌లో చేర్పించి విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమన్నారు.



చిన్నారులకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న అధికారులు, దాతలు

డ్వాక్రా సొమ్ము స్వాహా

రశీదు నిమిత్తం వెళ్తే వెలుగులోకి.. విచారణ చేపట్టిన అధికారులు ఇదీ బ్యాంకు మిత్ర నిర్వాకం

పెరవలి గ్రామీణ, న్యూస్‌టుడే: నమ్మి డబ్బు కడితే నట్టేట ముంచిందని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రశీదుల గురించి బ్యాంకుకు వెళ్లి అడగ్గా, మాకు డబ్బు అందలేదంటూ బ్యాంకు అధికారులు అనడంతో ఈ తతంగం వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. పెరవలిలో మహిళలంతా 32డ్వాక్రా సంఘాలుగా ఏర్పడి బ్యాంకు నుంచి కొంత మొత్తంలో డబ్బు తీసుకుని, నెలవారీగా క్రమం తప్పకుండా తిరిగి చెల్లిస్తున్నారు. అయితే బ్యాంకు కానూరులో ఉండటంతో జమచేయడానికి అంత దూరం రావాల్సిన అవసరంలేదంటూ ప్రత్యామ్నాయంగా బ్యాంకు అధికారులే స్థానికంగా బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెరవలి మండలంలోని ఉసులుమర్రు గ్రామానికి చెందిన జెన్ని చిన్నారిని నియమించారు. డ్వాక్రా సంఘ సభ్యులు వచ్చి తీసుకున్న డబ్బును చెల్లిస్తే ఆమె విధిగా వాటిని కానూరు ఆంధ్రా బ్యాంకులో జమచేయాలి. అధికారులు నియమించిన వ్యక్తి కావడంతో సభ్యులంతా నమ్మి ప్రతి నెలా ఆమెకు చెల్లిస్తున్నారు. అంత సక్రమంగా జరుగుతుంది అనుకున్న సమయానికి సదరు సంఘాలకు చెందిన వ్యక్తి చెల్లించిన సొమ్ముకు రశీదు కోసమని వెళ్లగా అసలు బ్యాంకు మిత్ర నుంచి ఎలాంటి నగదు రాలేదని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. దీని గురించి ఆరా తీయగా బ్యాంకు మిత్రనే ఆ సొమ్మును చెల్లించకుండా స్వాహా చేస్తుందని సంఘ సభ్యులు అంటున్నారు. దీంతో డ్వాక్రా సంఘాల లీడర్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధిత మహిళలు కలెక్టర్‌ను సంప్రదించారు. సత్వరమే అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా 12 గ్రూపులను విచారణ చేయగా రూ.82 వేలు వచ్చినట్లు చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులు మొత్తం రూ.3 లక్షల బయటకు వస్తుందని అంటున్నారు.



విచారణ చేస్తున్న ఏపీఎం రామకృష్ణ

నమ్మి సొమ్ములు ఇస్తే..



ప్రతి నెల మేము కానూరు వెళ్లీ డబ్బులు కట్టేవాళ్లం. డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకు మిత్రకి కడితే చాలు అంత దూరం వెళ్ళనవసరం లేదని అధికారులు చెబితే అందరం ఆమెకు చెల్లించాం. కానీ ఇలా మోసం చేస్తుందని అనుకోలేదు.

- గుమ్మాపు సరోజిని, డ్వాక్రా సభ్యురాలు, ఉసులుమర్రు

బ్యాంకుకు వెళ్తే తెలిసింది



ప్రతి నెల కష్టపడి సంపాదించిన సొమ్మును ఇస్తే కట్టకుండా దోచేసింది. బ్యాంకుకు వెళ్తే అసలు విషయం తెలిసింది. వెంటనే అధికారులకు సమాచారం అందించాం.

- భాగ్యలక్ష్మీ, డ్వాక్రా సభ్యురాలు, ఉసులుమర్రు

విచారణ చేస్తున్నాం

సభ్యుల నుంచి ఫిర్యాదు రావడంతో వెంటనే విచారణ చేస్తున్నాం. బ్యాంకు మిత్ర ప్రస్తుతం 12 గ్రూపుల నుంచి రూ.82 వేలు వాడుకున్నట్లు విచారణలో తెలిసింది. మిగిలిన గ్రూపులను విచారణ చేసి మొత్తం సొమ్మును వెంటనే కట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- ఎ.రామకృష్ణ, ఏపీఎం, పెరవలి



ప్రమీలార్జున పరిణయం పద్యనాటకంలోని ఓ సన్నివేశం

సమాజ అభివృద్ధికి కళలు దోహదం

అగ్రహారం (ఏలూరు సాంస్కృతిక), న్యూస్‌టుడే: కళలు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి సమాజ సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడు భాస్కర నరసింహం పేర్కొన్నారు. హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం, రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవ్యాంధ్ర నాటకోత్సవాలను సోమవారం ఆయన ఏలూరు వైఎంహెచ్‌ఏ హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హేలాపురి కళలకు కాణాచి వంటిదన్నారు. కళారంగ అభివృద్ధికి, కళాకారుల సంక్షేమానికి కృషిచేస్తున్నామన్నారు. సభకు హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోదుగు కృష్ణారావు అధ్యక్షత వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పెదపాటి రామకృష్ణ, నంది అవార్డు గ్రహీత ఎండీ ఖాజావలి, కోశాధికారి ఎస్ఎం ఖాసిం, కార్యనిర్వాహకుడు ఆరేపల్లి విజయ్ తదితరులు ప్రసంగించారు. లలిత కళా సమితి (కర్నూలు) ఆధ్వర్యంలో ప్రదర్శించిన ప్రమీలార్జున పరిణయం పద్యనాటకం విశేషంగా అలరించింది. ఏలూరు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సంభవామి యుగే యుగే నాటిక ఆహూతులను అలరించింది. విద్యార్థినులు పాత్రోచితంగా నటించి ప్రేక్షకుల అభినందనలు అందుకున్నారు.

'నియామకాల్లో పాతవారికి ప్రాధాన్యం ఇవ్వాలి'

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో ఖాళీ పోస్టుల భర్తీ విషయంలో పాతవారికి ప్రాధాన్యం కల్పించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 110 మున్సిపాలిటీల్లో 852 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గత 15, 20 ఏళ్లుగా ఒప్పంద సిబ్బందిగా పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధనాల వెంకట్రావు, బి.సోమయ్యలు డిమాండ్ చేశారు. అర్హత ఉన్న పాత సిబ్బందికి జరిగితే సంఘం తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి

గల్ఫ్ నుంచి వచ్చిన రెండో రోజున విషాదం

యలమంచిలి, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశంలో ఉండి సెలవుపై స్వగ్రామానికి వచ్చిన వ్యక్తి మర్నాడే రహదారి ప్రమాదానికి గురై మృతిచెందడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. యలమంచిలి మండలం దొడ్డిపట్లలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి యలమంచిలి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దొడ్డిపట్లకు చెందిన బోడపాటి సురేష్ (35) దుబాయ్‌లో ఉండి ఈనెల 26న స్వగ్రామానికి వచ్చాడు. స్నేహితుడు వర్ధినీడి పెద్దిరాజుతో కలిసి ఒక పని నిమిత్తం ఆదివారం రాత్రి పాలకొల్లు వెళ్లి తిరిగొస్తుండగా మార్గంమధ్యలో కట్టుకాలువ దగ్గర సైకిలిస్టు అడ్డురావడంతో తప్పించబోయే ప్రయత్నంలో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతిచెందగా పెద్దిరాజు తలకు తీవ్రగాయమైంది. ప్రస్తుతం పెద్దిరాజు భీమవరంలో చికిత్స పొందుతున్నారు. సురేష్ మృతదేహానికి పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా చేశారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. దొడ్డిపట్లలో ఉంటున్న భార్య, పాపను తనతోపాటే గల్ఫ్ దేశానికి తీసుకెళ్లడానికి వచ్చిన సురేష్ మృతి గ్రామంలో విషాదఛాయలు నింపింది. ఎస్సై సురేంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పీఆర్‌టీయూ నాయకుల సంఘీభావం

సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భాగస్వామ్య పించను విధానం (సీపీఎస్) రద్దయ్యే వరకు పోరాటం సాగిస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు అన్నారు. పీఆర్‌టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏలూరులో సోమవారం సాయంత్రం నిర్వహించారు. అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2004 సెప్టెంబరు నుంచి ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారికి సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ దృష్ట్యా సీపీఎస్‌ను ప్రభుత్వం వెంటనే రద్దుచేసి పాత పించను విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు డిమాండ్‌తో సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సుబ్బారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.ఆంజనేయులు, జిల్లా గౌరవాధ్యక్షుడు ఏవీ కాంతారావు, ఏలూరు నగర శాఖ గౌరవాధ్యక్షుడు నెరుసు రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_V.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle (θ) = $\frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω) = $\frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2} at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. ($10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. ($6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. ($8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/ her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం రావద్దు

'మీకోసం'లో కలెక్టర్ కె.భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి 'మీకోసం' కార్యక్రమానికి రావద్దని కలెక్టర్ కె.భాస్కర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమానికి వచ్చిన పలువురు వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలను సమర్పించిన సందర్భంలో కలెక్టర్ ఈ విధంగా స్పందించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు సంబంధించిన అంశాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతేనే ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జేసీ-2 షరీఫ్, డీఆర్వో కె.హైమావతిలు ప్రజల నుంచి వినతులు స్వీకరించి తగిన పరిష్కార చర్యలు చేపట్టారు.



ప్రజా సమస్యలు వింటున్న కలెక్టర్ భాస్కర్, జేసీ కోటేశ్వరరావు, డీఆర్వో హైమావతి

పెనుమంట్ర మండలం పొలమూరుకు చెందిన పి.సత్యనారాయణ వినతిపత్రం ఇస్తూ పొలమూరు, మామూడూరు మధ్య ఉన్న ఆర్‌అండ్‌బీ స్థలాన్ని కొందరు ఆక్రమించి పాత ఇనుప సామగ్రి ఉంచే గోదాము నిర్మించారని ఫిర్యాదు చేశారు. దీనిపై తగు పరిశీలనచేసి ఆక్రమిత స్థలంలో గోదామును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నిర్మలను కలెక్టర్ ఆదేశించారు. ఇరగవరం మండలం పేకేరుకు చెందిన కె.వెంకటసత్యనారాయణరెడ్డి తదితరులు వినతిపత్రం ఇస్తూ కాకరపర్రు, పేకేరుకు మధ్య 50 ఎకరాలకు సాగునీరు అందించే బోదెలను కొందరు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆ ప్రాంతాన్ని వెంటనే పరిశీలించి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. పోలవరానికి చెందిన సయ్యద్ వినతిపత్రం అందజేస్తూ తమ గ్రామంలో మసీదు వీధిలో రహదారులు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతాన్ని సందర్శించి తగు నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన ప్రజలు వినతిపత్రం ఇస్తూ తమ గ్రామంలో సీతమ్మఆవ చెరువుకు గండిపడి కిందనున్న పొలాలు ముంపునకు గురవుతున్నాయని చెప్పారు. దీనిపై పరిశీలనచేసి చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.



వినతుల సమర్పణ కోసం వరుసలో ఉన్న ప్రజలు

జిల్లా పంచాయతీ కార్యాలయ ఏవో సస్పెన్షన్

పాలకొల్లు, నరసాపురం మండలాల్లో పలు గ్రామాల్లో పంచాయతీల భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను సేకరించేందుకు పరిశీలన చేయని కారణంగా జిల్లా పంచాయతీ కార్యాలయ ఏవో నరసరాజును సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ భాస్కర్ చెప్పారు. ఆయా మండలాల్లో పంచాయతీ కార్యాలయ భవనాలు నిర్మించాలని కోరుతూ పలువురు వినతిపత్రం సమర్పించగా కలెక్టర్ భాస్కర్ ఈ అంశంపై ఏవో నరసరాజుతో మాట్లాడారు. భవనాల నిర్మాణానికి స్థలాలను సేకరించేందుకు నరసరాజు స్వయంగా వెళ్లి పరిశీలన చేయాలని తాను రెండుసార్లు ఆదేశించినప్పటికీ వెళ్లకుండా డీఎల్‌పీవోను పంపడంపట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారి ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే ఇక ప్రజలకు జవాబుదారీగా ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు.

సమస్యలపై సత్వరమే స్పందించాలి

ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలని కలెక్టర్ కె.భాస్కర్ చెప్పారు. సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమం ద్వారా ఫోను ద్వారా ప్రజలు తెలిపిన పలు సమస్యలను భాస్కర్ స్వయంగా విని పరిష్కార చర్యలు చేపట్టారు. పెనుగొండ నుంచి శ్రీనివాస్ ఫోన్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యుడిని నియమించాలని కోరారు. దీనిపై భాస్కర్ స్పందిస్తూ ప్రతి మూడు రోజులకోసారి దంతవైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆకివీడు మండలం అర్జమూరుగరువుకు చెందిన సురేష్ ఫోనుచేసి తమ గ్రామంలో విత్యుత్తు తీగలు కిందకు వేలాడి ఉన్నాయని వాటిని సరిచేయించాలని కోరారు. భాస్కర్ స్పందిస్తూ తీగలను వెంటనే సరిచేయించాలని ట్రాన్స్‌కో ఎస్ఈ సత్యనారాయణను ఆదేశించారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరానికి చెందిన వెంకటేశ్వరరావు ఫోనుచేసి గ్రామంలో రెండు నెలల క్రితం అక్రమంగా కట్టడాలు నిర్మించారని వాటిని తొలగించాలని అధికారులకు ఫిర్యాదుచేయగా వచ్చి సర్వే చేశారన్నారు. ఆ కట్టడాలను ఇప్పటికీ తొలగించలేదని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే అక్రమ కట్టడాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ నిర్మలను ఆదేశించారు. భీమవరం మండలం అన్నవరానికి చెందిన కుమారి ఫోనుచేసి గ్రామంలో అక్రమంగా తవ్విన చేపల చెరువులను ధ్వంసం చేయాలని కోరారు. వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి అక్రమంగా చేపల చెరువులను నిర్వహిస్తుంటే వాటిని ధ్వంసం చేయించాలని మత్స్యశాఖ సంయుక్త సంచాలకురాలు అంజలిని కలెక్టర్ ఆదేశించారు.



వానలోనూ వినతులు అందించేందుకు వస్తున్న ప్రజలు



జాతీయ రహదారిపై అవస్థలు పడుతూ వాహనచోదకుల పయనం

రహదారి ఛిద్రం.. ప్రయాణం జరభద్రం

యలమంచిలి మండలం చించినాడ నుంచి 216 జాతీయ రహదారి విస్తరణ పనులు సాగుతున్నాయి. నరసాపురం మండలంలోని సీతారాంపురం నార్త్ పంచాయతీ పరిధిలో రహదారి అధ్వానంగా మారింది. వర్షానికి రహదారి మొత్తం చిత్తడి చిత్తడి మారడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ జారిపడిపోతున్నామని, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నామని ప్రయాణికులు చెబుతున్నారు. సీతారాంపురం నార్త్ గ్రామ పరిధిలో రహదారి అభివృద్ధి పనులను వేగవంతంచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే,సీతారాంపురం నార్త్ (నరసాపురం గ్రామీణ)



పట్టుతప్పితే బురదలో పడటం ఖాయం

పనిచేసే చోటే నివాసం ఉండాలి

జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ శాఖల అధికారులు సాధారణ, ప్రభుత్వ సెలవుదినాల్లో తగు అనుమతి పొందిన తర్వాతే జిల్లా దాటి వెళ్లాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. జిల్లా అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కొంతమంది అధికారులు పనిచేసే చోట కాకుండా విజయవాడ తదితర ప్రాంతాల్లో ఉంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో ఏదైనా అనుకోని సంఘటన జరిగినపుడు జిల్లాస్థాయి అధికారులు స్థానికంగా లేకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రతి అధికారి పనిచేసే చోటే తప్పనిసరిగా నివాసం ఉండాలని ఆదేశించారు. చంద్రన్న బీమా క్లయిములపై కలెక్టర్ సమీక్షిస్తూ వివిధ శాఖల అధికారుల వద్ద పెండింగులో ఉన్న ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు.

జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలలందరికీ పొంగు, తట్టు నివారణ కోసం టీకాలను వేయించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్ని పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేయించారని డీఈవో గంగాభవానిని ప్రశ్నించగా ఆమె సరైన సమాధానం చెప్పలేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి వసతిగృహంలో విద్యార్థులకు టీకాలు వేయించాక సంబంధిత వార్డెన్ల నుంచి ధ్రువపత్రాలను పొందాలని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలుతీరుపై కలెక్టర్ సమీక్షిస్తూ సీడీపీవోలు, పర్యవేక్షకులు, ఏసీడీపీవోలు మండల కేంద్రాల్లో ఉండి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిగ్రామంలో ప్రజలు మరుగుదొడ్లు వినియోగిస్తున్నదీ లేనిదీ తెలుసుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై నివేదికలను సమర్పించాలన్నారు. ఇంకా ఎవరికైనా మరుగుదొడ్లు అవసరమైతే తగిన అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అర్హులకు సామాజిక పింఛన్లు ప్రతినెలా సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.